Vol. IV

No. 1

21st March, 1987.
(Saturday)
30 Phalguna, 1908 S. E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 1 |
| Condolence Motion : | |
| re : Demise of Sri Kotha Raji Reddy, former member of the Andhra Pradesh Legislative Assembly. | .. 27 |
| Papers Laid on the Table. | .. 28 |
| Presentation of the Report of the Committee on Estimates. | .. 28 |
| Presentation of the Budget for 1987-88. (Vote on Account). | .. 29 |

C

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A.V. Suryanarayana Raju. |
| Panel of Chairman : | .. 1. Sri M.V. Krishna Rao.<br>2. Sri M. Rajaiah.<br>3. Sri A. Dharma Rao.<br>4. Smt. Y. Sita Devi.<br>5. Sri Md. Rajabali.<br>6. Sri A. Rama Narayana Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. 1. Sri A.V.G. Krishna Murthy.<br>2. Sri C. Venkatesan.<br>3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. 1. Sri P. Satyanarayana Sastry.<br>2. Sri P.V.K.L.N.V. Raghava Sarma.<br>3. Sri V. V. Subrahmanyam.<br>4. Sri K.R. Gopal.<br>5. Sri T. Muralidhara Rao.<br>6. Sri V.V. Bhaskara Rao.<br>7. Sri S. Suryanarayana Murthy.<br>8. Sri B. K. Rama Rao.<br>9. Smt. S. G. Sumitra Bai.<br>10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M.V.S. Jayalakshmi. |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

First Day of the Seventh Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 21st March, 1987

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Single Window System for Industrial Licences

1—

*5327-Q-Sarvari G. Nagi Reddy Dharmavaram, M. Gopalakrishna Kakinada, M. Venkateshwara Rao Dichipalli, V. Veerabadra Rao Kadiam, S. Venugopalachari Nirmal, K. Veeraiah Vemuru, and C. Ramachandraiah Cuddapah:—Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to introduce Single Window system at district level for obtaining Industrial licences; and

(b) if so, the details thereof?

ముఖ్యమంత్రిగారి తరపున విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ యం. నరసింహులు:—(ఎ) జిల్లాలలో, చిన్న పరిశ్రమల అభివృద్ధిని మరింత వేగిరపరచాల్సిన అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం, ప్రతి జిల్లాలో ఒక 'నోడల్ ఏజెన్సీ'ని ఏర్పాటు చేసింది. పెద్దతరహా, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించి జిల్లాల్లో ఇటువంటి ఏజెన్సీలు లేవు.

(బి) చిన్న పరిశ్రమల ఏర్పాటు కోసం టవున్ ప్లానింగు, ఫ్యాక్టరీలు, వైద్య—ఆరోగ్యశాఖవంటి శాఖలనుండి 30 రోజులలోగా అనుమతి పత్రాలను/ఆమోద పత్రాలను సేకరించి పెట్టడంలో ఈ నోడల్ ఏజెన్సీలు, జిల్లాస్థాయి

---

*An asterisk before the name indicates confirmation by the Member.

ఏజెన్సీలుగా పనిచేస్తాయి. పెద్ద తరహా, మధ్యతరహా పారిశ్రామిక రంగంలో, పారిశ్రామిక ప్రాజెక్టుల అమలును శీఘ్రతరంచేసే ఉద్దేశంతో, రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ అసిస్టెన్స్ సెంటర్ ఫార్ ఎంటర్ ప్రెన్యూర్స్ (ఏపిఏసిఇ) అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చైర్మను గాను, శాఖాధిపతులు సభ్యులుగాను ఉంటారు.

8-30 a.m. డాక్టర్ కె. వీరయ్య:— కేంద్రంలో జనతాపార్టీ అధికారంలో ఉన్న రోజులలో జార్జి ఫెర్నాండెజ్ గారు మోడల్ ఇన్స్టిట్యూషన్సు ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసారు, అదేవిధంగా పారిశ్రామికులకు లైసెన్సులు ఇవ్వడానికి, వారికి కావలసిన సలహా సంప్రదింపులు ఇవ్వడానికి, ఋణాలు ఇవ్వడంగాని, అన్నీ ఒకే చోట జరిగే పద్ధతిలో రాష్ట్ర స్థాయిలో ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

శ్రీ యం. నరసింహులు:— ఎంటర్ ప్రెన్యూర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడానికిగాను కలెక్టరు చైర్మన్‌గా జిల్లా స్థాయిలో నోడల్ ఏజెన్సీలను ఏర్పాటుచేయడం జరిగింది. దీనివల్ల చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుంది, ఎక్కువ పరిశ్రమలు పెట్టడానికి అవకాశం ఏర్పడుతుంది

శ్రీ సి. రామచంద్రయ్య:— స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయడానికి వివిధ డిపార్టుమెంట్సు నుంచి పర్మిషన్ అవసరమవుతుంది. అందులో ఒకటి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్. ఉదాహరణకు కడపలో యూనిట్ పెట్టాలంటే అక్కడ ఛీఫ్ ఇంజనీర్ ఉన్నాడు కాబట్టి సమస్య లేదు. ఇనిస్పెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అనంతపురంలో ఉన్నాడు, అక్కడికి వెళ్ళాలి. అట్లాగే ఎగ్రికల్చరల్ ల్యాండ్‌ను కమర్షియల్ పర్పస్ కోసంగాని, ఇండస్ట్రియల్ పర్పస్ కోసం గాని కన్వర్షన్ కోసం అనుమతి కావాలంటే హైదరాబాదుకు రావాలి. ఈ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల పర్మిషన్స్ ఒకేచోట ఇచ్చి ఇబ్బంది లేకుండా చేయాలి. ఈ ప్రశ్న వేయడంలో ఉద్దేశం అది. సింగిల్ విండో అంటే అన్ని రకాల పర్మిషన్స్ జిల్లా స్థాయిలో ఒకేచోట ఇవ్వాలి.

శ్రీ యం. నరసింహులు:— కలెక్టరు చైర్మన్‌గా ఉన్నాడు కాబట్టి ప్రాబ్లమ్ ఏమీ లేదు. ఆయన అన్ని శాఖల అధికారులను పిలిపించి 30 రోజులలో క్లియర్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్): - చిన్నతరహా పరిశ్రమలకు లైసెన్సు పొందడానికి చాలా ఇబ్బంది పడవలసివస్తోంది, చాలా చోట్లకు తిరగవలసి వస్తోంది. అందువల్ల 25 వేల రూపాయల లోపు ఖర్చుతో ఏర్పాటుచేసే పరిశ్రమలకు లైసెన్సు అవసరం లేకుండా చేస్తారా?

శ్రీ యం. నరసింహులు:— సుమారు 75 చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకుంటే చాలు. రిజిస్ట్రేషన్ చేసుకోకపోయినా వాటికి ఎంగ్జెంప్షన్సు ఇవ్వడానికి ఆల్ రెడి పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ యం. బాగారెడ్డి(జహీరాబాద్):— దానికి లిమిట్ ఏమైనా పెట్టారా? ఇంత కెపాసిటీ ఉన్న వాటికి, ఇంత ఎస్టిమేటెడ్ కాస్టు వున్న వాటికి లైసెన్స

అవసరం లేదని పెట్టారా? ఆ కేటగిరీస్ ఏమైనా చెప్పగలరా? ఈ విషయం ఎంటర్ ప్రెన్యూర్స్ తెలిస్తే బాగుంటుంది, ఇది తెలియనందువల్ల వారు ఇబ్బందులు పాలు అవుతున్నారు.

ముఖ్య మంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—రిజిస్ట్రేషన్ ఉంటేనే బాగుంటుంది. పరిశ్రమల వికేంద్రీకరణ ఉండాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాబట్టి చిన్న పరిశ్రమలకు సంబంధించినంతవరకు జిల్లా స్థాయిలో కలెక్టరు అధ్యక్షతన నోడల్ ఏజెన్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన అందరిని సమన్వయ పరిచి 30 రోజులలోగా అనుమతి వచ్చేట్లు చేయాలని చెప్పడం జరిగింది. అంతే కాకుండా ఏ జిల్లాలో ఏ విధమైన మినరల్స్ లభ్యమవుతున్నాయి, ఎక్కడ ఏ రకమైన పరిశ్రమల ఏర్పాటుకు వాతావరణం అనువైనదిగా వుంది మొదలైన విషయాలను తెలుసుకొనడానికిగాను ప్రతి నెలా ఒక్కొక్క జిల్లాలో ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇప్పటికే కొన్ని చోట్ల ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. కలెక్టరు పారిశ్రామిక వేత్తలను పిలిచి, వారు ఇచ్చిన అప్లికేషన్స్ పరిశీలించి తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. హైదరాబాదు నుంచి పరిశ్రమల శాఖ సెక్రటరీగానీ, సంబంధితవారు గానీ అక్కడికి వెడితే అక్కడే క్లియర్ చేసుకొనడానికి వీలు వుంటుంది. ఈ విధంగా అన్ని రకాలుగా శ్రద్ధ తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ యం. బాగారెడ్డి:—నేను క్రిస్టల్ క్లియర్ గా అడిగాను. ముఖ్యమంత్రి గారు చెప్పిన దాని ప్రకారం ప్రతి దానికి రిజిస్ట్రేషన్ అవసరమే అన్న అర్థం వస్తుంది. ఇంత ఎస్టిమేటెడ్ కాస్టు లోపల పరిశ్రమ ఏర్పాటయితే రిజిస్ట్రేషన్ అవసరం లేదు, లైసెన్సు అవసరం లేదు అనే విషయం మనకే కాకుండా ఎంటర్ ప్రెన్యూర్స్ కు కూడా తెలిస్తే వారు ఆఫీసుల చుట్టూ తిరిగి టైం వేస్టు చేసుకోనవసరం లేకుండా ఉంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు:—స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కు రిజిస్ట్రేషన్ అవసరం ఉంటుంది. కుటీర పరిశ్రమలకు పవర్ సప్లయి విషయంలోగానీ, లైసెన్సులు ఇచ్చే విషయంలోగానీ రిస్ట్రిక్షన్స్ తీసివేయడం జరిగింది. చిన్న తరహా పరిశ్రమల విషయంలో అన్ని శాఖల వారిని సమన్వయం చేసి 30 రోజులలోగా లైసెన్సులు ఇచ్చేట్లు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:—రూ. 50 వేల లోపు ఖర్చయ్యే పరిశ్రమలకు లైసెన్సు అవసరం లేదు. 50 వేల రూపాయల కంటే ఎక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసే వాటికి లైసెన్సు కావాలి, లేదా లక్ష రూపాయల కంటే ఎక్కువ ఖర్చు అయ్యే పరిశ్రమలకు లైసెన్సు కావాలి అని ఏమైనా నార్మ్స్ పెట్టారా? లేక వర్కర్స్ సంఖ్యను బట్టి పెట్టారా? మీ క్రైటీరియా ఏమిటి? ఏ కేటగిరీ వాటికి లైసెన్సు అవసరం లేదు?

శ్రీ ఎన్.టి. రామారావు:—పెట్టుబడి 30, 35 లక్షల రూపాయలకు మించితే అది స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ కాదు, దానిలోపల ఉంటేనే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ. దాని ప్రకారంగా రిజిస్ట్రేషన్ చేస్తారు, సహాయం చేస్తారు

## Scarcity of Drinking Water In Medchal Constituency

2—

*5129-Q.—Sarvasri K. Surender Reddy (Medchal) and K. Harishwar Reddy (Pargi) :—Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it has been brought to the notice of the Government that residents of Capra, Nacharam, Mallapur, Ramanthapur, Habsiguda, Church Colony (Ramanthapur Gram Panchayat) areas of Medchal Constituency, Rang Reddy District are facing shortage of drinking water ;

(b) whether it is also a fact that the water is being polluted in the said areas; and

(c) if so, the steps being taken to supply drinking water and to arrest the pollution?

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ కదం రామచంద్రరావు) :—

(ఎ) అవునండి, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలు మంచినీటి ఎద్దడికి గురి అవుతున్న విషయం వాస్తవమే.

(బి) ఆ ప్రాంతాలలో ఉన్న పరిశ్రమల వల్ల అక్కడి బావులు, బోరు బావులలోని నీరు కలుషితమౌతున్నది.

(సి) కాలుష్యాన్ని నివారించి, మంచినీరు సరఫరా చేయడానికి ఈ క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది.

1. కాప్రా: ఈ గ్రామాన్ని మంచినీటి ఎద్దడికి తీవ్రంగా గురి అవుతున్న గ్రామాల జాబితాలో చేర్చడం జరిగింది. మంజీరా నుండి మంచినీరు సరఫరా చేయడానికిగాను రూ. 18.00 లక్షలు కేటాయించాలని ప్రతిపాదించడమైనది.

(2) నాచారం : ప్రజారోగ్య శాఖ స్నేహపురి, దాని చుట్టు ప్రక్కల వున్న కాలనీలకు మెయిను పంపు, డిస్ట్రిబ్యూషను పంపులు ఏర్పాటు చేయడం కోసం వరుసగా రూ. 10.00 లక్షలు, రూ. 19.87 లక్షలు ఖర్చు కాగల అంచనాలను తయారు చేసింది. ప్రజారోగ్య శాఖ ఆ పనిని అమలు చేస్తుంది.

(3) మల్లాపూర్ : ఈ గ్రామానికి మంజీరా నుండి మంచినీరు సరఫరా చేసేందుకు రక్షిత నీటి సరఫరా పథకం మంజూరు చేశారు. దీని కోసం గ్రామీణ నీటి సరఫరా పథకం సాధారణ

గ్రాంటు క్రింద రూ. 6.00 లక్షల ఖర్చును ఆమోదించడం జరిగింది. దీనిని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుంది.

(4) రామంతాపూర్, హబ్సిగుడా, చర్చికాలనీ: ఈ ప్రాంతాలలో ప్రజారోగ్య శాఖ నీటి సరఫరాకు ఇదివరకే ఏర్పాటు చేసింది. రామంతాపూర్, చర్చికాలనీలలో నీటి ఎద్దడిని తీర్చడానికి వీలుగా నీటి సరఫరాను పెంపొందింప చేసింది.

శ్రీ కె. సురేందర్ రెడ్డి:—ఓవర్ హెడ్ టాంక్స్ కట్టడానికి కొంత డబ్బు సాంక్షన్ చేయడం జరిగింది. కాని మెట్రోపాలిటన్ వాటర్ వర్క్స్ వారు నీరు ఇవ్వడం లేదు. ఆ ప్రాంతాలలో ఎక్కడ బోర్ వెల్స్ వేసినా ఆ నీరు త్రాగడానికి వీలు లేకుండా ఉంది. అందులో నైట్రేట్ వుండడం వల్ల పిల్లలకు రికెట్స్ అనే వ్యాధి వచ్చి వారు నిస్సహాయులవుతున్నారు. అక్కడ వార్నర్ హిందుస్థాన్, ఎన్.ఎఫ్.సి., మొదలైన పరిశ్రమలనుంచి కలుషితమైన నీరు వచ్చి గ్రౌండ్ వాటర్ పొల్యూట్ కావడమే కాకుండా ఎయిర్ కూడా పొల్యూట్ అవుతున్నది. అందువల్ల ఆ పరిశ్రమలు మూసివేయిస్తారా లేక అక్కడ న్యూట్రలైజేషన్ ప్లాంట్స్ ఏర్పాటుచేసేట్లు చూస్తారా అని ఇదివరకు యాంటీ-పొల్యూషన్ బోర్డువారికి, మునిసిపాలిటీ వారికి చెప్పినా ఇంతవరకు ఏ చర్య తీసుకోలేదు. మేము ఆ పారిశ్రామిక వాడలకు పోతే అక్కడి ప్రజలు రికెట్స్ వ్యాధికి గురి అయిన తమ పిల్లలను తీసుకవచ్చి చూపిస్తున్నారు, అక్కడివారు డికాషన్ రంగులో వున్న నీరు త్రాగడం జరుగుతోంది, ఇది రెండు లక్షల మంది జనాభాకు సంబంధించిన సమస్య కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవమే. పొల్యూషన్ బాగా ఎక్కువ పెరగడం వల్ల ఈ గ్రామాలలో మంజీరా నుంచి నీటిని సరఫరాచేయాలని నిర్ణయంతీసుకోవడం జరిగింది. మంజీరా వాటర్ ఇచ్చి, సింగిల్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వీలున్నచోట చేయడం జరుగుతున్నది. అయితే పెరుగుతున్న జనాభా దృష్ట్యా మంజీరా నీటిని ఎక్కువగా సప్లయి చేయవలసిన అవసరం ఉంది. దానిగురించి గౌరవ సభ్యులకు కూడా తెలుసు. సంబంధించిన అధికారులను పిలిచి 1-8-86 న నా ఛాంబర్‌లో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. పెరుగుతున్న పొల్యూషన్‌ను దృష్టిలో పెట్టుకొని సప్లయి ఆఫ్ మంజీరా వాటర్‌ను పెంచాలని సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సింగూరు ప్రాజెక్టు మూడవ ఫేజ్ పూర్తి అయితే తప్ప పెంచలేమని చెప్పడం జరిగింది. నాచారం గ్రామంలో నీటి అవసరం ఉన్నది అన్నప్పుడు 5 వేల గ్యాలన్ల నీటిని అదనంగా ఇవ్వడానికి వారు కూడా ఒప్పుకొని ఆర్డర్స్ పాసు చేశారు. ది. 31-8-86 న ఆర్డర్స్ పాసు అయ్యాయి. నాచారం గ్రామానికి 5 వేల గ్యాలన్ల నీటిని అదనంగా ఇస్తున్నారు. కనుక ఇది సింగూరు ప్రాజెక్టుతో ముడిపడిఉన్న సమస్య. వీలయినంతవరకు సప్లయి చేయాలని 8-40 a.m.

ప్రయత్నం చేస్తున్నాము. పొల్యూషన్ కంట్రోలు విషయంలో కూడా ప్రభుత్వ పరంగా ఆలోచన చేసి అన్నిఏర్పాట్లు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అన్నిటికి మించి ఒక చిన్న ఇబ్బంది ఏమిటంటే ఈ మొత్తం గ్రామాలన్నీ గ్రామ పంచాయతి క్రింద ఉండేవి. ప్రస్తుతం మార్పడం జరిగింది. కనుక కొన్ని ఏమో పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటువారు చేస్తున్నారు. కొన్ని పంచాయతీరాజ్ వారు చేస్తున్నారు. దీనిగురించి కూడా ఒక మీటింగు ఏర్పాటు చేసి వీలయినంతవరకు ఎక్కువ కార్యక్రమాలు చేపట్టి తగు చర్యలు తీసుకోవడం జరిగింది.

శ్రీ కె. సురేందర్ రెడ్డి:— అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది అంతా కరెక్టు. ఆఫీషియల్సుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. వారు చేస్తున్నారని చెపుతున్నారు. రెండు సంవత్సరాల నుంచి వారి దృష్టికి తేవడం జరిగింది. 'దున్నపోతు' మీద వానపడినట్లుగా ఉంది. ఆ అఫీషియల్సు కదలడం లేదు, మెదలడంలేదు. ఎటువంటి యాక్షన్ తీసుకోవడం జరగలేదు. ఇంకో ముఖ్య విషయమేమిటంటే నాచారంలో ఉన్నటువంటి పొల్యూషన్‌కు సంబంధించినటువంటిది. పెద్దచెరువు అనే ట్యాంకు బెడ్‌లో పొల్యూషన్ ఏర్పడుతుంది. ఆ బెడ్ నుంచి కెనాల్ ద్వారా ఉప్పల్ గ్రామంలో వేస్తున్నారు. నాచారంలో ఉన్న పొల్యూషన్‌ను తీసుకొచ్చి వేరే గ్రామంలో వేయడం ఎంత సమంజసమో మునిసిపాలిటీవారికే తెలియాలి. ఈ గ్రామంనుంచి తీసి ఆ గ్రామం నెత్తి మీద వేయడం వల్ల అక్కడవారికి కూడా ఇబ్బంది ఏర్పడుతుంది. అదే విధంగా వార్నర్ హిందుస్తాన్ ఏసిడ్ తీసుకొచ్చి కెనాల్‌లో వేయడం జరుగుతున్నది. అది కూడా ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. ఆ ఏసిడ్ వల్ల, ఆ కాలువ నుంచి పారుతున్న ఫీల్డ్సు అన్నీ కూడా దెబ్బ తినడం జరుగుతున్నది. ఈ విషయములో తక్షణ చర్య తీసుకోవాలని నేను మంత్రివర్యులవారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:— పొల్యూషన్‌కు సంబంధించి సంబంధించిన అధికారులకు ఆ సమస్య గురించి నివేదించడం జరిగింది. సత్వర చర్యలు తీసుకోవడానికి ఏర్పాటు చేస్తాము. మంచినీళ్ళకు సంబంధించి అయితే, వీలయినంతవరకూ మంజీరా వాటర్ అదనంగా ఇచ్చి సమస్యను పరిష్కారం చేయడానికి అధికారులకు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. అది ఏర్పాటు చేస్తాము.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి (పరిగి):— అధ్యక్షా, అక్కడ ఉండే ఇండస్ట్రీస్‌కు నీరు ఇస్తున్నారు. పొల్యూషన్ బోర్డుతో మీటింగు ఏర్పాటు చేస్తున్నారు వాస్తవమే. కాని న్యూట్రల్ ప్లాంట్స్ చేయవలసిఉంటుంది. ఆ ప్రాంతములో లక్షలాది జనులకు, ఎక్కడ బోర్ వేస్తే అక్కడ ఎర్రటి 'డికాషన్' నీరు వస్తున్నది. ఈ డిపార్టుమెంటు వారిది కాదు. అనుకున్నంత మాత్రాన లాభంలేదు. అందరు కలిసి మీటింగు చేస్తున్నారు కాని యాక్షన్ మాత్రం జరగడం లేదు. ఇది లక్షలాది జనులకు సంబంధించినటువంటిది. సిటీ చుట్టుముట్టూఉన్న 2, 3 లక్షల జనాభాకు సంబంధించింది. ప్రభుత్వం ఆలోచన చేసి త్వరగా దీనిమీద యాక్షన్ తీసుకోవాలి. ఇండస్ట్రీస్‌కు మంజీరా నీటిని బంద్ చేయాలి. ఇండస్ట్రీస్‌కు నీరు, కరెంటు

ఇస్తున్నారు. పొల్యూషన్ పెరుగుతూనే ఉంది. దీనికి మంత్రిగారిని సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి:— అధ్యక్షా, మంజీరా వాటర్ ఈ గ్రామాలకు ఇస్తామని మంత్రిగారు సమాధానం చెప్పారు. కాని మనం ఉన్న వాస్తవాలను మరచిపోకూడదు. రియలిస్టుగా ఉండవలసింది. ప్రతిదానికి మంజీరా వాటర్ అంటే అది ఈనాటి పరిస్థితిని బట్టి చూస్తే మినిస్టరుగారి సమాధానము

"ہر مرض کی دوا ہے زندہ طلسمات"

హైదరాబాదులో ఒకప్పుడు అనేవారు ఆవిధంగా కాకుండా, రియలిస్టుగా ఉండాలి ఈరోజు మంజీరాలో కర్నాటక ప్రాంతంలో ఎన్నో కొత్త కొత్త ప్రాజెక్టులు కడుతున్నారు. బీదర్ వాటర్ సప్లయి లాంటి వేరే ఇతర ప్రాజెక్టులను కడుతున్నారు. హైదరాబాదు పట్టణంలో నాలుగు, అయిదు రోజులకు ఒకసారి ఒక గంట, అర్ధ గంట నీరు ఇచ్చే పరిస్థితిలో ఉన్నాం. మనం ప్రతి దానికి మంజీరా వాటర్ ఇస్తామని అంటున్నాము, అన్ని గ్రామాలకు నీరు ఇవ్వవలసిందే.......

మిస్టర్ స్పీకర్ :— ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము......

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇప్పుడు ఏమీ లేదు పర్మనెంటు సొల్యూషన్ చేయాలి. గాని, కేవలం సమాధానం చెప్పినంత మాత్రాన ప్రయోజనం లేదు. రియలిస్టిక్‌గా ఏమిటంటే, మంజీరాలో నీరు లేదు.

శ్రీ కరణం రామచంద్రరావు :— అధ్యక్షా, మంజీరా వాటర్ సప్లయికి సంబంధించి గతంలో ఎప్పుడో జీవో ఇష్యూ చేయడం జరిగింది. సింగిల్ పాయింట్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా నీరు ఇవ్వడం జరుగుతున్నది. కొత్తగా ఇవ్వడం కాదు. గతం నుంచి ఇస్తున్నాము. అదనంగా పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు చేసిన సూచనలు కూడా దృష్టిలో పెట్టుకుని, మంజీరా విషయంలో ఆలోచన చేయడం జరుగుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— గతానికి ఇప్పటికి మార్పు ఏమిటంటే, బీదర్‌లో, గుల్బర్గా ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉండేవి కావు. ఈరోజు అనగా గత 4, 5 సంవత్సరాలలో మైనర్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా ఏదో ఒకటి దీనిపై కట్టుతున్నారు. వాటర్ బోర్డు పర్మిషన్ లేకుండా, ప్లానింగు కమీషన్ వారి పర్మిషన్ లేకుండా వారు ఎక్కువ భాగం వాటర్‌ను వాడుతున్నందువల్ల పరిస్థితులు మారాయి. కాబట్టి, మనం మంజీరా నుంచి వాటర్‌ను ఎక్స్‌పెక్టు చేయడం వల్ల నిరాశే మిగులుతుందని నేను చెప్పుతున్నాను.

(8) 6217 క్వశ్చన్ పోస్టుపోన్డు.

## Hire Charges of Bulldozers

4—

*6590-Q-Sarvasri M. Gopalakrishna and Ch. Ramachandra Rao (Tallarevu):—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether it is a fact that Agro-Industries Corporation and Agriculture Department have increased the charges for the Bulldozers from Rs. 18/- to Rs. 350/-;

(b) if so, the reasons therefor; and

(c) whether there is any proposal to reduce the charges?

వ్యవసాయశాఖామాత్యులు (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి) :— అధ్యక్షా, అవునండి పెంచినమాట నిజమే, అయితే ఈ చార్జీలు ఎగ్రికల్చర్‌కు సంబంధించి రు. 350 హెచ్చించలేదు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ది. 1-12-1986కు పూర్వం రైతులకు ఇచ్చినటువంటి రేటు రు. 225 ఉండగా, 1-12-1986లో రు. 260 కి పెంచడం జరిగింది. అదే విధంగా, ముఖ్యంగా పబ్లిక్ సెక్టారులో రు. 275 నుంచి రు. 325కు పెంచడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎప్పుడు అండీ ?

*శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— 1969 కి ముసుపు అంటే, కార్పొరేషన్ ఏర్పడక ముందు రు. 18 ఉన్నప్పుడు ఉన్న వాస్తవం. అందువల్ల గవర్నమెంటు సబ్సిడీ ఇచ్చేది. ఈనాడు 1-12-1986 నుంచి ఎగ్రికల్చరుకు రు 260, 80 హెచ్‌పి, అంతకుమించిన దానికి మరియు 80 హెచ్‌పికి లోపు ఉన్న దానికి రూ. 210 చేశాము. అయితే వాస్తవంగా పెరిగే విధానము రేటు 80 హెచ్.పి.కి పైబడి రు. 270 అయితే, రు. 260 పెట్టాము. అదే విధంగా 80 హెచ్‌పికి లోపు ఉండే దానికి రు. 250, ఎగ్రికల్చరిస్టులకు రు. 210 పెడుతూ మిగతా వాటికి ఎక్కువ చేయడం జరిగింది. దీనివల్ల లాభనష్టాలు ఏమీ లేకుండా బ్యాలెన్సు చేసి ఈ విధంగా ప్రయత్నాలు చేశామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రామచంద్రరావు :— మన రాష్ట్రంలో రైతులకు అనేక కార్యక్రమాలు మనం చేపట్టాము. వడ్డీలు మాఫీ చేయడం, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు సప్లయి చేశాము. అన్ డెవలప్‌డ్ ఏరియాలో ఎక్కువగా బుల్‌డోజర్స్‌ను వాడడం జరుగుతున్నది. దాని ఛార్జీలు పెంచడం వల్ల రైతాంగానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి, దాన్ని తగ్గించే విధానం ఏమైనా ఉందా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— దాన్ని తగ్గించడానికి వీలులేదని ఇంతకు ముందే చెప్పాము. ఇంతకంటే మించి చేయలేము.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) : — సర్, ది క్వశ్చన్ ఈజ్ క్రిస్టల్ క్లియర్. వాట్ మేడ్ దెమ్ టు ఇన్‌క్రీజ్ ది రేట్స్ ఆఫ్ బుల్‌డోజర్స్. దీనికి ఈ విధంగా అప్పుడు రు. 18 ఉంటే ఇప్పుడు దీనికి సబ్సిడీ లేకుండా రు. 350 పెంచడానికి కారణం ఏమిటి ? దానికి క్లియర్‌గా ఆన్సర్ చెప్పాలని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి :— కాస్టు ఆఫ్ లూబ్రికేషన్, కాస్టు ఆఫ్ స్పేర్ పార్ట్సు, కాస్టు ఆఫ్ రిపేరు, కాస్టు ఆఫ్ ఒవర్ హెడ్స్ అన్నీ పెరిగిపోతు

న్నాయి. అందువల్ల పెంచవలసి వచ్చింది. అన్ని ఆలోచించి ఇవన్నీ పెంచాము. 1987-88లో ఓవర్ హెడ్ ఛార్జెస్ రు. 10 ఉంటే ఈ దినం రు. 50 అయింది. కాస్టు ఆఫ్ స్పేర్ పార్ట్సు రు. 8 ఉంటే ఇప్పుడు 45 అయింది. అదే విధంగా కాస్టు ఆఫ్ సాలరీస్ రు. 110 ఉంటే ఇప్పుడు 1500 అయింది. ఈ విధంగా పెరగడం వల్ల......

శ్రీ డి. శ్రీపాదరావు :—సబ్సిడీ గురించి చెప్పారు కనుక స్టేట్ ఏమైనా బేర్ చేస్తుందా? 10 వంతులు అయింది అన్నారు కాని ఇది 50 వంతులు పెరిగింది. సబ్సిడీ ఏదైనా బేర్ చేస్తుందా? దీనిపైన చెప్పాలి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—అధ్యక్షా, ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే, చాలా మెరుగ్గా ఉంది. కేరళలో రు. 460 ఉంటే, ఒరిస్సాలో రు. 417 ఉంది. కర్నాటకలో రు. 335 ఉంది. అన్ని ఎగ్రో ఇండస్ట్రీస్ వర్కింగ్‌ను చూసినప్పుడు మన ఎగ్రో ఇండస్ట్రీస్ మెరుగ్గా పని చేస్తున్నాయని చెప్పడానికి ఇవి అన్నీ కంపేరు చేయవలసి ఉంటుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :—అధ్యక్షా, ఆగ్రో ఇండస్ట్రీస్ 8-50 a.m.
వారి బుల్‌డోజర్స్ కంటే ప్రయివేట్ యాజమాన్యాల యొక్క బుల్‌డోజర్స్ గంటలు వారి అద్దె తక్కువగా వున్న మాట వాస్తవమా? అదే నిజమయితే ప్రైవేట్ వారి కంటే తక్కువ రేటుకు ఇవ్వడానికి ఏమయినా చర్యలు తీసుకొంటారా? వ్యవసాయ పనులకు వాడవలసిన ఆగ్రో ఇండస్ట్రీస్ బుల్‌డోజర్స్‌ను ఇతరత్రా అద్దెకు ఇస్తున్నారు. అగ్రికల్చర్ రైతులకు అందుబాటులో లేని విషయం తమ దృష్టికి వచ్చిందా? దాని విషయంలో తీసుకొన్న చర్యలు ఏమిటి?

శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి :—ఆ విషయం గురించి మా దగ్గర సమాచారం లేదు. ప్రైవేటు బుల్‌డోజర్స్ రేటు తక్కువగా వున్నదనే సమాచారం మా దగ్గర లేదు. ఏమయినా 100, 110 బుల్‌డోజర్స్ పని చేస్తున్నాయి. ఎవ్వరూ, ఎక్కడ మాకు బుల్‌డోజర్స్ లేవని చెప్పినట్లు మాకు వర్తమానం అందలేదు.

మిస్టర్ స్పీకర్ :—వాస్తవం కాదు అది. గత మూడు మాసాల నుంచి బుల్‌డోజర్స్ పని చేయడం లేదు. రేట్లు పెంచే వుద్దేశంతో వాళ్ళు ఎవరికి సప్లయి చేయడం లేదు. బుల్‌డోజర్స్ అన్నీ షో కేసులలో వున్నవి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—వైజాగ్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాళ్ల అవసరాలకు వెళ్ళుతున్నాయి. వ్యవసాయ రైతులకు అందుబాటులోకి రావడం లేదు. రైతులు రోజుల తరబడి ఆగ్రో ఇండస్ట్రీస్ చుట్టూ తిరగవలసి వస్తున్నది.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—స్పీకర్ సార్ అలాంటిది ఏదయినా ప్రత్యేకమైనది వుంటే మా దృష్టికి వస్తే తగిన చర్య తీసుకొంటాము.

మిస్టర్ స్పీకర్ :—చాలా హారిబుల్ ఫంక్షన్ ఇది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— అధ్యక్షా, వ్యవసాయానికి బుల్‌డోజర్స్ అవసరం గురించి ప్రస్తావించి మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన అవసరంలేదు. ముఖ్యంగా సామాన్య, సన్నకారు, చిన్నకారు రైతులకు బుల్‌డోజర్స్ కిరాయి నిచ్చేప్పుడు చాలా ఎక్కువగా సబ్సిడీ ఇచ్చి, వాళ్ళకు సహాయం చేసే విషయంలో ప్రత్యేకమైన నిర్ణయం చేస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి :— సబ్సిడీ ఇచ్చే ప్రశ్న లేదు. ఎందుచేతనంటే ఇదొక ముఖ్య కార్పొరేషన్. ఇప్పుడు కమర్షియల్ ఆర్గనైజేషన్ వాళ్ళు లాభనష్టాలు చూసుకొని రేటును నిర్ణయం చేస్తున్నారు. సబ్సిడీ ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :— అధ్యక్షా, భూ సంస్కరణల ద్వారా పేద హరిజనులకు, బలహీన వర్గాల వారికి ఇచ్చిన భూములు. అలాగే పోరంబోకు లాండ్స్‌లో కూడా పేద హరిజన, బలహీన వర్గాలకు ఇచ్చిన భూములున్నాయి. వాటిని లెవెల్ చేసేందుకు ఆర్థిక స్థోమత పేద వర్గాలకు లేదు. కాబట్టి దానికి ప్రత్యేకంగా సబ్సిడీ ఇచ్చి, లెవెల్ చేసి పేద వారికి ఇచ్చినట్టయితే ఆ భూములు ఉపయోగపడతాయి. కనీసం పేద వాళ్ళ పేరున అయినా అదనంగా సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వం పునరాలోచన చేస్తుందా ?

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి :— అధ్యక్షా, అందరికి తెలిసిన ఎస్.సి. కార్పొరేషన్ వుంది. భారీ ఎత్తున ఇవన్నీ సబ్సిడైజ్ చేస్తూ వుంది. గవర్నమెంట్ కు సబ్సిడీ చేయవలసిన అవసరం లేదు. పేద వర్గాలకు కావలసిన ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఇది అనవసరము.

శ్రీ వి. శ్రీరాములు (పట్టన్నపేట) :— మంత్రిగారు చెప్పిన దానిలో పబ్లిక్ రంగంలో వున్న వారికి 250 రూపాయల వరకు పెంచడం జరిగింది. అది ఎలా వున్నా కనీసం రైతుకు సంబంధించిన దానిలో వారు సబ్సిడీ లేదని అంటున్నారు. సబ్సిడీ లేకుండా మిగతా వాటి కాస్టు కంపేర్ చేసి ఆ లెక్కన చూస్తే, వారు చెప్పిన దాని ప్రకారంగా అయిదు రేట్లు మాత్రమే పెరిగింది. 18 రూపాయలు వుంటే అయిదు రెట్లు పెరిగితే 90 రూపాయలయినా యావరేజ్ వుండాలి తప్ప అది 1 0 రూపాయలంటే దాదాపు డబుల్. ఈ విధంగా కనీసం సబ్సిడీ ఇవ్వకన్నా మంత్రిగారు చెప్పిన కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ అయిదు రేట్లు పెరిగింది. కాబట్టి ఆ ప్రకారంగా అయినా రేటు తగ్గించి రైతులను ఆదుకొంటారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— రైతాంగానికి, సన్నకారు, చిన్నకారు రైతులకు విపరీతమైన ఆర్థిక సహాయం చేస్తున్నాము. ఇది అవసరం లేదని భావిస్తున్నాము.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :— వరద ప్రాంతాలలో సాండ్ కాస్ట్ ల్యాండ్స్‌కు ఈ బుల్‌డోజర్స్ సప్లయి చేయడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు ఏమయినా చేసారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— తప్పకుండా అప్పుడే ఏర్పాట్లన్నీ చేశాము.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— మంత్రిగారు చాలా సూటిగా, స్పష్టంగా చెబుతున్నారు. సన్నకారు, చిన్నకారు రైతులకు, ఎవరయినా సరే సబ్సిడీ అంటూ ఇచ్చే ప్రశ్నే లేదంటున్నారు. అది ప్రభుత్వ విధానమా ?

మిస్టర్ స్పీకర్ :— వేరే ఇతరత్రా.........

శ్రీ పి. వెంకటపతి :— వేరే ఏజెన్సీలు వున్నాయండీ. ఎస్. సి. లో మాత్రం లేదు. పేద రైతులకు ఇచ్చే స్థితిలో ఎస్. సి. కార్పొరేషన్ లేదు. ఎలాంటి వారకయినా వారికి యివ్వాల స్థితిలో లేమన్నది ప్రభుత్వ విధానమని తెలుసుకోగలుగుతున్నాము.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— అలాంటి ఆలోచన ప్రభుత్వం దగ్గర లేదు.

## Attack On Secretary, C.P.I., Chimmapudi

5—

*5696-Q—Sarvasri Md. Rajabali (Shujathanaga.) and C. Vittal Reddy:—Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Sri Daggula Appi Reddy a village Secretary of Communist Party of Chimmapudi village in Khammam Mandal was attacked by the terrorists and goor das on Ugadi day and as a result he died in the Osmania Hospital;

(b) the reason why the terrorists were not arrested so far; and

(c) whether it is a fact that on account of their attack by lethal weapons the law and order situation was disturbed in that area; if so, whether steps will be taken to keep the law and order situation by taking stringent action?

హోం, శాసన వ్యవహారాల శాఖమంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :— ఉగాది రోజున ఖమ్మం జిల్లాలోని చిమ్మపూడి గ్రామానికి చెందిన అప్పిరెడ్డిగారిని, షేక్ బడేసాహెబ్‌లను అదే గ్రామానికి చెందిన గుత్తా కృష్ణమూర్తి, నర్సిరెడ్డి కర్రలతో కొట్టారు. ఈ అప్పిరెడ్డిగారిని కొట్టినది ఉగ్రవాదులు కాదు, గుండాలు కాదు. తరువాత అప్పిరెడ్డిగారిని ఖమ్మంలో వున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం, అక్కడ కొంచెము ప్రమాదంగా వుందంటే హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. 13వ తారీఖున జరిగితే 14వ తారీఖున ఆసుపత్రిలో చనిపోవడం జరిగింది. 24–4–1986వ తేదీన అంటే 10 రోజుల లోపలనే ఎవరయితే అప్పిరెడ్డిగారిని కొట్టారో, గుత్తా కృష్ణమూర్తిగారిని, నర్సిరెడ్డిగారిని అరెస్టుచేసి 25వ తారీఖున జుడీషియలు కస్టడీకి పంపించడం జరిగింది. 30–6–1986 చార్జిషీటు దాఖలు చేసారు. అది కోర్టులో వుంది. పోతే శాంతి భద్రతలకు భంగంగా వున్నాయని అనడం జరిగింది. అటువంటిది

ఉత్తరోత్రా అక్కడ జరగకుండా వుండడానికి 26-8-1986 వరకు పోలీస్ చెకింగ్ పెట్టి గ్రామంలో శాంతియుత వాతావరణం ఏర్పడేదాకా జాగ్రత్త వహించి తరువాత పోలీస్ చెకింగ్ ఎత్తి వేయడం జరిగింది. ఇప్పుడు శాంతి భద్రతల పరిస్థితి సక్రమంగా వున్నది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :—అధ్యక్షా, వాస్తవంగా మంత్రిగారు చెప్పినట్లు ఉగ్రవాదులు ఏమీ కాదు. మేము వ్రాసింది కూడా ఉగ్రవాదులు కాదు. తమరు ఒరిజినల్‌గా నేను ఇచ్చిన ప్రశ్న చూస్తే అర్థం అవుతుంది. ఒక మాఫియాగాంగ్ ఆ వూరిలో తెలుగుదేశం నాయకత్వాన నడుస్తూ వుంది. ఈ మర్డర్ కన్నా ముందు ఒక జండా కట్టారు. తెల్లవారి ఈ హత్యకు పాలుపడ్డారు. మేము వ్రాసింది ఉగ్రవాదు లని కాదు. మంత్రిగారు మన డిపార్టుమెంట్‌లో వెరిఫై చేసుకోవచ్చు. రెండవది శాంతి భద్రతలు చాలా జాగ్రత్తగా వున్నాయని అన్నారు. అలాంటిది ఇప్పటివరకు ఏమీ లేదు. ఈ మాఫియా గాంగ్ తెలుగుదేశం నాయకత్వాన ఎందుకు పని చేస్తోందంటే నిన్ననే ఒక మనిషిని నర్సిరెడ్డి అనే అతను గొల్లచెర్లకు వెళుతూ వుంటే చంపి రైల్వే స్టేషన్ కాబిన్ వన్ దగ్గర ట్రాక్ వద్ద పడవేసి వుంచినారు. రైలు ఆక్సిడెంట్ అయితే ఆ మనిషి ముక్కలై పోతాడు. ఆ వూరికి చెందిన వాడిని మళ్ళీ మర్డర్ చేశారు. ఉగాది 7, 8 రోజులు వుందనగానే ఈ కార్యక్రమం జరిగింది. అందువలన దీని ఆచూకి తీయడంలో కానీ, గతంలో హంతకులు ఎవరయితే వున్నారో వారి మీద ప్రాంప్టుగా యాక్షన్ తీసుకోనందువల్ల, అందులో తెలుగుదేశానికి అనుకూలురైనవారు అయినందువల్ల ఈ అలక్ష్యం ఏమిటంటే అధికార దుర్వినియోగంతో చేస్తూ వున్న కార్యక్రమంగా నిన్న మరొకడు మరణించాడు. ఆ ఊరి మనిషా కాదా అని పోలీసులు ఐడెంటిఫై చేయలేదు.
9-00 a.m. నిన్న రాత్రి నేను వచ్చేటప్పుడు నాకు తెలిసిన ఇన్ఫర్మేషన్ ఏమిటంటే ఆ ఊరు మనిషె గొల్లల నర్సిరెడ్డి, ఆయన గొల్లచర్ల రైలుకు వెళుతూ ఉంటే ఆయనను వెంబడించి ఇది గేంగ్, ఇదే ముద్దాయి చేశారు అని అనుకోవలసిన అవసరం వుంటుంది. వారేమో శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నాయని చెప్పి అంటున్నారు, ఇది ఫాల్స్ ఇన్ఫర్మేషన్. పోలీసులు ఇచ్చినది చెప్పడం సభను అవమానపర్చడం జరుగుతోంది ఇదే ఇంకా కంటిన్యూ అవుతోంది. వారిని చూస్తే నాకు చాలా జాలి వేస్తోంది. కారణం ఏమిటంటే వారు నిస్సహాయ స్థితిలో కూడా ఉన్నారు. దీనికి ముఖ్యమంత్రిగారే ఫుల్‌స్టాప్ పెట్టకపోయి నట్లయితే వచ్చే కాంప్లికేషన్స్ అన్నింటికి వీరే బాధ్యత వహించవలసిన అవసరం వుంటుంది. దీని విషయములో ఏమి ఆలోచిస్తారో చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—14 వ తారీఖున ఇది జరిగితే 24 వ తేదీన ముద్దాయిలను అరెస్టు చేయడం, 26వ తారీఖు నాటికి జుడిషియల్ కస్టడీకి పంపించడం జరిగింది. రెండు మాసాలు లా అండ్ ఆర్డర్ కాపాడడంకోసం ఆ గ్రామములో పోలీసు పికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. రాత్రి వారు ఏదో జరిగింది అంటున్నారు. ఆ వివరాలు నాకు తెలియవు. రాత్రివరకు ప్రశాంతముగానే ఉంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— ఉగ్రవాదులు అన్నారు. స్థానికులు, ఫ్రాడన్స్. మీ పార్టీ మా పార్టీ తప్ప ఇందులో ఏమి ఉందో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :— మీరు ప్రశ్నలో అరాచకవాదులు అనే పదము వాడనట్లు ఉంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— ఉగ్రవాదుల నిర్వచనం వేరండి. నేను అప్పుడే కన్‌ఫరమ్ చేయదలచుకోలేదు. వారు కాకపోతే ఎవరో చెప్పమనండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అరాచకవాదులు ఎక్కడ ఉన్నా, ఏ పార్టీలో ఉన్నా మనమందరం కలిసి వారిని తుదముట్టించవలసిన అవసరం వుంది. ఇందులో లేప్స్ జరిగిందని వారు చెపుతున్నారు. పోలీసులు జాప్యం చేయలేదు. 10 రోజులలో ముద్దాయిలు ఇద్దరిని అరెస్ట్ చేసి జుడీషియల్ కస్టడీకి పంపించడం జరిగింది, అక్కడ ప్స దు. ఏ పార్టీకి సంబంధించిన వారైనా, ఏ రాజకీయ పార్టీ వారైనా అరాచకాన్ని సృష్టిస్తే తగు చర్యలు తీసుకోడానికి సిద్ధముగా ఉన్నాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— శాంతిభద్రతలు చాలా హాయిగా ఉన్నాయి, ఆ ఊరు ప్రశాంతముగా ఉంది అంటున్నారు. నిన్న ఇదే కనక్షన్‌లో ఇదే మాఫియా, ఇదే గేంగ్ ఇంకొక మర్డర్ చేయడం జరిగింది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— దానిపైన ఎంక్వయిరీ చేయిస్తాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— ఇవి ఇలా కొనసాగుతూనే ఉన్నాయి. ఆ గ్రామములో భద్రత ఎవరికీ దు. పెట్రొలింగ్ దు. నిన్నా మొన్నా ఆ గ్రామములో వారు తిరుగుతూనే ఉన్నారు. దీనికి సమాధానం చెప్పించాలి. మీరు ఈ రాష్ట్రములో వచ్చిన విజయదుందుభి ప్రయోగిస్తూ ఇంకా ఎంతమంది ప్రాణాలు తీస్తారో చెప్పాలి. ఈ శాంతి భద్రతలు ఎట్లా కాపాడాలి. ఇది ఒక పెద్ద గేంగ్, తెలుగు దేశం ముసుగు వేసుకొని తిరుగుతున్నారు. అధికారులు వీరికి అనుకూలముగా ఉన్నారు. అక్కడ డి.ఎస్.పి. సంవత్సరంన్నరగా ఉంటూ అతని కనుసన్నలలో జరుగుతున్న కార్యక్రమాలు ఇవి.

మిస్టర్ స్పీకర్ :— మేటర్ ఈజ్ సబ్‌జుడిస్. ఛార్జి షీట్ కూడా ఫైల్ అయింది. కస్టడీకి వారు వెళ్లడం జరిగింది. కోర్టులో ట్రయిల్స్‌లో ఉంది. దీని గురించి ఇంక ఏమి మాట్లాడాలో చెప్పండి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— శాంతి భద్రతలు ప్రశాంతముగా ఉన్నాయి అంటున్నారు. ఆ ఊరిలో సెకండ్ మర్డర్ జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— ఛార్జిషీట్ ఫైల్ చేయడం జరిగింది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— నిన్న మళ్లీ జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— వేరే క్వశ్చన్ అడగండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—నిన్న ఏమైనా జరిగి ఉంటే ఎంక్వయిరీ చేయించి తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మొదటి విషయం ఈ ముద్దాయిలు జెయిల్ పై విడుదలయి బయటే ఉన్నారా ? రెండవది గౌరవసభ్యులు సమాచారం అందించారు. అక్కడ ఇంకా అరాచకత్వం కొనసాగుతూ ఉన్నా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోంది. ఇప్పుడు ఉన్న తాజా పరిస్థితిలో అటువంటి ముద్దాయిలు అరాచకత్వాన్ని కొనసాగిస్తూ ఉంటే అక్కడ శాంతిభద్రతలను మెరుగుపరచడానికి వారిపైన ప్రివెంటివ్ చర్యలు తీసుకుంటారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ ముద్దాయిలు ఇద్దరు బెయిల్ పై విడుదలై వచ్చారా అనే దానికి సమాధానం నా దగ్గర లేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అక్చువల్ గా బయటే ఉన్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—జుడీషియల్ కస్టడీకి పంపించాము. కోర్టు బెయిల్ ఇస్తే దానికి బాధ్యత ప్రభుత్వానిదా ? నిన్న జరిగిన దాని గురించి ఎంక్వయిరీ చేయించి అరాచకత్వం సృష్టిస్తున్న వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఎవరినీ కూడా రక్షించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.

శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి :—ఈ అప్పిరెడ్డిపై ఎంతమంది దాడిచేశారు ? మీరు ఎంతమందిని అరెస్ట్ చేశారు? ఇద్దరు, ముగ్గురిని అరెస్ట్ చేశాము అంటున్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారు అనే వివరాలు చెప్పగలుగుతారా? అరాచకవాదులు ఏ పార్టీలో ఉన్నా మేము వారిపై చర్యలు తీసుకుంటాము అంటున్నారు, సంతోషం.అరెస్ట్ అయిన వారు ఏ పార్టీకి చెందిన వారో చెప్పగలుగుతారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఈ తగాదాకు సంబంధించి అప్పిరెడ్డిపై దాడిచేసిన వారు ఇద్దరు. అప్పిరెడ్డి, ఈ గుత్తా కృష్ణమూర్తి, నర్సిరెడ్డి—వీరు కొట్టుకోవడం వల్ల ఆయనకు గాయాలు తగిలాయి. దానివల్ల మొట్టమొదట ఇద్దరిపైన 324 పెట్టాము, చనిపోయిన తరువాత 322 పెట్టాము. ఏ పార్టీ వారు అంటే ఈ కృష్ణమూర్తి, వారి వివరాలు వారు సి.పి.ఐ. నుంచి ఇటీవలనే తెలుగు దేశం పార్టీలో చేరినటువంటి వారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—వారు తెలుగు దేశం పార్టీకి సంబంధించిన వ్యక్తులు, బయటే ఉన్నారు. వారు అలవాటుగా హత్యా రాజకీయ ప్రయత్నాలు చేస్తున్నారు. వారిని ఎంకరేజ్ చేస్తున్నది తెలుగు దేశం, వత్తాసు ఇచ్చేది పోలీసులు, స్థానిక అధికారులు. దీని మీద ఎట్లా విచారణ జరిపిస్తారు ? నేను అడిగేది కనీసం ఎలా చేయిస్తారో చెపితే మేము మాట్లాడకుండా ఉంటాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—మేము 10 రోజులలో ముద్దాయిలను అరెస్టు చేసి కస్టడీకి పంపించినాము. మీరు ఎట్లా కనుక్కుంటారు అంటే ఉయ్ ఆర్ హేవింగ్ అవర్ ఓన్ ప్రోసెస్. పోలీసు ఉంది, దానికి ఒక పద్ధతి ఉంది.

పాటు అరాచకవాదా, డెమోక్రటా అనేది తెలుసుకుంటాము. అటువంటి పద్ధతులు ఉన్నప్పుడు పాటు ఎటువంటి వారయినా, ఏ పార్టీ వారయినా వారి వల్ల శాంతిభద్రతలకు ప్రమాదం అనుకుంటే ఏక్షన్ తీసుకోడానికి మేము వెనుకాడము. కాని రాజకీయ కక్షతో చర్యలు తీసుకుంటున్నారు అంటారు. అరాచకత్వం సృష్టించే వారిపై ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోడానికి వెనుకాడబోదని సభ ద్వారా అస్యూరెన్స్ ఇస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:—ఏ స్థాయిలో, ఏ అధికారిచేత విచారణ చేయిస్తారో చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఎవరెవరితో అవసరం అనుకుంటే వారితో విచారణ చేయిస్తాము.

శ్రీ ఎస్. బి. చౌహాన్ (దేవరకొండ):—ముద్దాయిలు బెయిల్ పై విడుదలయి వచ్చారా అని రాజేశ్వరరావుగారు అడిగిన దానికి సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:—చౌహాన్ గారు కూర్చోండి. రజబ్ అలీగారు ఒక ఇన్ వెస్టిగేటివ్ ఏజన్సీ, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ఉంటుంది. దాని ప్రకారం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:—ఎస్.పి. చేతా లేక డి.ఐ.జి. చేత చేయిస్తారా చెప్పండి. అంతేకాని మీరు చెప్పిన దానికి అర్థం పరమార్థం లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఎవరు అవసరమైతే వారితోటి. బాధ్యత కలిగిన అధికారులు ఉంటారు.

శ్రీ ఎ. హెచ్. రాజేశ్వరరావు:—పాయింట్ ఆఫ్ సబ్మిషన్, సార్ — గౌరవసభ్యులు రజబ్ అలీగారు స్పష్టముగా సమాచారం ఇచ్చినా కూడా మంత్రిగారు చెప్పేది అస్పష్టంగా, ఎవేజివ్ గా ఉండడం న్యాయం కాదు. ఎస్.పి. లేక డి.ఐ.జి. ఫలానా వారి చేత ఈ హత్యా పరిణామాల గురించి విచారణ జరిపిస్తాము అని హామీ ఇస్తే సభకు, మీకు గౌరవముగా ఉంటుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఆ జిల్లా ఎస్.పి. గారిచేత ఎంక్వయిరీ చేయించి వెంటనే దాని పైన చర్య తీసుకుంటామని గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—ఇంతవరకు రజబ్ అలీగారు, విఠల్ రెడ్డిగారు అడిగినటువంటి ప్రశ్నకు గౌరవ మంత్రిగారు సమాధానం చెపుతూ అరెస్టు కాబడిన ఆ వ్యక్తులు ఈ మధ్యనే సి.పి.ఐ. నుండి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వారని చెప్పారు. ఇది ఆర్డనరీ మర్డర్ కాదని తెలుస్తున్నది. రాజకీయాలతో కూడిన మర్డర్ అని తెలుస్తున్నది. ఆర్డినరీ విధంగా ఇన్ వెస్టిగేషన్ చేయకుండా స్పెషల్ గా ఇన్ వెస్టిగేట్ చేసేటందుకు మీరు ఏమయినా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఎస్. పి. గారితో చేయిస్తాము.

Mr. Speaker:—Question No. 6 is postponed at the request of the Minister.

## Handing Over of Co-operative Sugar Factories to the Growers

7—

*6188-Q-Sarvasri M. Baga Reddy and B. Sundara Rami Reddy (Atmakur:) —Will the Minister for Sugar & Wakfs be pleased to state

(a) whether it is a fact that the Co-operative sugar Factories are going to be handed over to the Sugar Cane Growers in the State: and

(b) if so, the reasons therefor?

చక్కెర, వక్ఫ్ శాఖల మంత్రి (శ్రీ ఎన్. ఫరూక్):—

(ఎ) అవునండి.

(బి) ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆధారపడకుండా తమంతట తాముగా సహకార చక్కెర ఫ్యాక్టరీలను నిర్వహించుకోవడాని చెరకు పెంపకందారులకు అందువల్ల వీలవుతుంది. వారే అన్ని విషయములలో నిర్ణయములు తీసుకొని ఫ్యాక్టరీ పరిపాలనా వ్యవహారాలను వారే నిర్వహించెదరు.

9-10 a. m. శ్రీ ఎం. బాగారెడ్డి:—అధ్యక్షా, ఈ పద్ధతి ఏమిటో మంత్రిగారే అర్థం చేసుకోవాలి. సహకార రంగాలలో షుగర్ ఫ్యాక్టరీలు నడిపించే ఏ రాష్ట్రంలో కూడా ఇంత వరకూ ఈ పద్ధతి అమలులో లేదు. ఆ ఆలోచన కూడా లేదు. ప్రభుత్వ సహాయం లేకుండా వారిలో వారే నడిపించుకొంటారు అంటే, ఎన్నికలు పెట్టి గెలిచిన వారికి ఇస్తారా? ప్రభుత్వ సహాయం లేకుండా చేస్తారంటే, ఆఫీసర్లని పెడితే ఎన్నో కోట్ల రూపాయల నష్టం ప్రభుత్వానికి వస్తుంది. ఈ ఫ్యాక్టరీలు డిఫెక్టివ్‌గా నడుస్తున్నాయి. కనుక ఎన్నికలు పెట్టి, చేస్తారా? పత్రికలలో తాటికాయలంత అక్షరాలతో ప్రచురిస్తారు, ప్రజలకి తెప్పగిస్తామని. ఆ పద్ధతిని వదిలేస్తారా? లేక ఆ స్థితిలోనే నడిపిస్తారా?

శ్రీ ఎన్. ఫరూక్:—అధ్యక్షా, హైకోర్టు ఆదేశం ప్రకారం జూన్ 30 లోగా తప్పకుండా ఎలక్షన్స్ పెట్టి రైతులకి అప్పచెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల):—అధ్యక్షా, ఈ జరిపే ఎన్నికలలో చెరకు సప్లయి చేసే వారికి వోటింగ్ హక్కు ఉండేలా చేస్తారా? చెరకు ఉత్పత్తి చేసే వారికి అవకాశం ఇస్తారా లేక సంబంధం లేని వారికి అవకాశం ఇస్తారా? గత రెండున్నర సంవత్సరాల నుండి ఎన్నికలు లేకుండా స్పెషల్ ఆఫీసర్లతో నడుపుతున్నారు. ఎం.డి. డైరెక్టరు కూడా లేకుండా చేసి, గుమస్తా చేత పని జరుపుతున్నారు. ఆ రకంగా రు. 10 కోట్ల విలువైన జంపన షుగర్ ఫ్యాక్టరీకి కొన్ని కోట్లు ఈ సంవత్సరం నష్టం వచ్చింది. వారి చెప్పుచేతులలో

ఉండే వ్యక్తిని, చేతకాని వారిని గుమాస్తాలుగా పెట్టుకొంటూ, వోటర్లని సమకూర్చే పని చేస్తున్నారు. దానిలో రైతులు కాని వారికి అవకాశం వచ్చే పరిస్థితి ఉంది. దీని వల్ల రైతులకి అంకితం కాకుండా, రైతులు కాని వారికి అంకితం అయ్యే పరిస్థితి ఉంది. నిజంగా చెరకు సప్లయి చేసే వారికి వోటింగ్ హక్కు ఉండేలా చేయాలి. కనీసం ఎం.డి.లతో అయినా ఫ్యాక్టరీలు నడిపించాలి. గుమాస్తాలతో కాదు. ఎలక్షన్లు అయ్యే వరకూ ఈ పని చేయాలి. పద్ధతి మార్చాలి. రైతుకి మేలు చేయడానికి నిజమైన చిత్తశుద్ధితో చేయాలి.

శ్రీ ఎన్. ఫరూక్:— ఫ్యాక్టరీలలో ఎవరు షేర్ హోల్డర్‌గా ఉంటారో వారికి తప్పకుండా ఓటు హక్కు ఉంటుంది. ఎం.డి. విషయం చెప్పారు. ఈ ప్రశ్నకు ఆ విషయం సంబంధం లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:—అధ్యక్షా, దొంగ వోట్లకు అనుకూలంగా ఉండడానికి చేస్తారు. క్లబ్‌లలో జూదం ఆడే వారికి, జాయిన్‌కి ఇస్తున్నారు. దాని కేమి చేస్తారు? అటువంటి వాటికి అవకాశం లేకుండా రైతులకే అప్పచెబుతారా ఈ ఫ్యాక్టరీలని?

శ్రీ ఎన్. ఫరూక్:—ఫ్యాక్టరీలలో భాగస్వాములుగా రైతులే ఉంటారు కనుక వారికే అప్పచెప్పడం జరుగుతుంది. సభ్యులు చెప్పిన దానితో ఇక్కడ సంబంధం లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:—అక్రమంగా చేర్చిన వారిని వోటరు కాకుండా చూస్తారా? అటువంటి వారు వోటింగ్‌లో పాల్గొనకుండా చేస్తారా?

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు:—ఇదివరకే ఫోర్మర్స్ కౌన్సిల్ బిల్ పాస్ చేసాము. రైతులు తమకు తాము స్వయంగా ధర నిర్ణయించుకోవచ్చు. మార్కెట్ చేసుకోవచ్చు, స్టాక్ చేసుకోవచ్చు. మంత్రి గారి సమాధానం వింటుంటే అర్థం కావడం లేదు. ఇది వరకే సహకార రంగాలలో ఉత్పత్తిదారులే సభ్యులుగా ఉంటారు, మరి ఇప్పుడు ఎవరు ఎవరికి అప్పచెబుతారు? ఇది వరకే షుగర్ కేన్ గ్రోయర్స్ స్వాధీనంలోనే సహకార సంఘము ఉంది. మళ్లీ రైతులకి అప్పచెబుతామని అన్నారు. ఎం.డి. లేకుండా, అధికారులు లేకుండా, టెక్నికల్ కార్యక్రమాలను కూడా రైతులే చేసుకోమనా? ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ ఖజానాకి భారం లేకుండా అన్ని స్పష్టమైన అభిప్రాయం చెబుతున్నారు. మంత్రి గారు వివరంగా తెలుపగలరా?

శ్రీ ఎన్. ఫరూక్:—గత మూడు సంవత్సరాలుగా ఎలక్షన్సు లేవు. కనుక ఫ్యాక్టరీ పని తీరుని, ఆ బాధ్యతలని ఎం.డి. గారు నిర్వహిస్తున్నారు. ఎలక్షన్స్ అయిన తరువాత నాన్ అఫిషియల్స్‌కి అందజేయడం జరుగుతోంది.

శ్రీ సి. రామచంద్రయ్య:—షుగర్ ఫ్యాక్టరీ షేర్ హోల్డర్స్‌కి, షుగర్ కేన్ ఉత్పత్తి చేసి ఆ షుగర్ ఫ్యాక్టరీ జోన్‌లో ఉండే వారికి ఎలిజిబిలిటీ ఉంటుంది. ఎలక్షన్స్ జరపడానికి, ఫ్యాక్టరీ మేనేజిమెంట్ చేయడానికి ఉంటుంది. కాని రైతులకి ఇస్తున్నామని అంటున్నారు. ప్రస్తుతం ఉండే క్రొత్త కాన్సెప్ట్‌కి, పాత దానికి భిన్నంగా ఉందా?

శ్రీ ఎన్. ఫరూక్:--అధ్యక్షా, మహారాష్ట్రలో చూశాము. జానారెడ్డి గారు కూడా చూసి, వారిచ్చిన సూచనల ప్రకారం, ముఖ్యమంత్రి గారి ఆదేశం ప్రకారం అక్కడి విషయాలు పరిశీలిస్తే, ఎవరైతే చెరుకు ఉత్పత్తి చేస్తారో, వారికే ఇవ్వాలి. ఎవరైతే షేర్ హోల్డర్సు ఉంటారో వారికే ఇవ్వాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎం. జానారెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారి సమాధానంలో నాగేశ్వరరావుగారు అడిగిన దానికి, నేను అడిగిన దానికి క్రిస్టల్ క్లియర్‌గా జవాబు రావడం లేదు. రైతులకి ఇప్పుచెబుతామంటే, ఎలక్షన్స్ ద్వారానా లేక నామినేషన్ ద్వారానా? మంత్రిగారు చాలా ముఖ్యమైన విషయం చెప్పారు. తాము, మంత్రిగారు అంతా కూడా మహారాష్ట్రకి వెళ్ళి అక్కడ పద్ధతి చూడడం జరిగింది. అక్కడ ఎన్ని కోట్లు సంపాదిస్తున్నారో, రైతులకి ఎంత లాభం జరుగుతుందో ఆ విషయం మంత్రిగారే చెప్పారు. ఆ పద్ధతిలో, అక్కడ మంచి పద్ధతులని అవలంభించాలనే ఉద్దేశం ఏ కోశాననైనా ఉందా? ఉంటే ప్రభుత్వ రంగంలో నడిచే ఫ్యాక్టరీలలో కానీ, సహకార రంగంలో నడిచే ఫ్యాక్టరీలలో కాని హార్వెస్టు ఎండ్ ట్రాన్స్‌పోర్టేషన్ క్రింద మహారాష్ట్రలో అవలంభించే పద్ధతిలో ఇక్కడ కూడా అవలంభిస్తారా?

శ్రీ ఎన్. ఫరూక్:—జూన్‌లో ఎలక్షన్స్ అయిన తరువాత రైతులకి ఇవ్వడం జరుగుతుంది. కర్షక పరిషత్‌కి కూడా ఈ బాధ్యత ఇస్తాము కనుక, హార్వెస్టు ఎండ్ ట్రాన్స్‌పోర్టేషన్ బాధ్యత తీసుకోడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. జానారెడ్డి:---ఎలక్షన్స్ పెడతారా? కర్షక పరిషత్ పెడతారా?

(జవాబు లేదు)

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి (వాయల్పాడు):--అధ్యక్షా, ఎన్నికలు జరిగిన తరువాత రైతులకి ఇస్తామన్నారు. అసలు సహకార సంఘ పరిధిలో ఎన్నికలు జరుపుతారా? గవర్నమెంటులో కర్షక పరిషత్‌కి ఇస్తామన్నారు. దేనికి ఇస్తారు? సహకార సంఘ చట్ట ప్రకారం, అమలులో ఉన్న చట్ట ప్రకారం ఎన్నికలు జరుపుతారా? కర్షక పరిషత్ ద్వారా చేస్తారా? సహకార సంఘ చట్టం ద్వారా చేస్తారా? మహారాష్ట్ర పద్ధతిలో ఇవి బాగా పని చేస్తున్నాయి. లేదా నిజాం షుగర్ ఫ్యాక్టరీని తీసుకొన్నట్లుగా తీసుకొని రైతులకి ఇస్తారా? ఖచ్చితమైన సమాధానం ఇవ్వాలి. రైతులకి ఏ పరిధిలో అప్పగిస్తారు?

శ్రీ ఎన్. ఫరూక్: కోఆపరేటివ్ చట్ట ప్రకారం అందజేయడం జరుగుతుంది. కానీ కర్షక పరిషత్ కూడా తీసుకొన్నాము కనుక రైతులు కర్షక పరిషత్ భాగస్వాములుగా ఉంటారు. నాన్ అఫీషియల్స్ ఎన్నిక అవుతారు. అక్కడ నుంచి భాగస్వాములుగా ఉంటారు. వారే రేటు నిర్ణయించుకోవడం కానీ మిగతా బాధ్యతలు నిర్వహిస్తారు. గవర్నమెంటు షేర్స్ గురించి అడిగారు. గవర్నమెంటు షేర్స్ అమ్మివేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :—రెండు స్టేజెస్ ఉన్నాయి. ఒకటి ఎలక్షన్స్. చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కో-ఆపరేటివ్ విధానం మీద ఎలక్షను జరుగుతుంది. ఇప్పుడు కో-ఆపరేటివ్ చట్టం ప్రకారం ఎలక్షన్స్ పెట్టిన తరువాత రైతులకు ఫ్యాక్టరీని అప్పగించడం జరుగుతుంది. అది అంతే కానీ ఫర్దర్‌గా ఎక్స్‌టెండు చేస్తున్నారు, దానికీ దీనికీ సంబంధం ఏముంది? ఇటీజ్ వెరీ క్లియర్. కన్‌ఫ్యూజన్ కాకండి.

శ్రీ ఎన్. ఫరూక్ :—రైతు నిర్ణయం గురించి వారు చెప్పడం జరిగింది.

Mr. Speaker:—Handing over the factories to the farmers after the elections according to the Co-operative Act, it is different.

Sri N. Amarnatha Reddy:—Where is the question of handing over the factories to the Karshaka Parishads ? Are you going to handover Nizam Sugar Factories also to it?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో కర్షక పరిషత్ అనేది కూడా మిథ్య అనే మాటగా స్పష్టం అవుతున్నది. మంత్రిగారి సమాధానంలో స్వయంగా కర్షక పరిషత్తును సహకార సంఘానికి తిరిగి అప్పచెబుతామని అన్నారు. కాబట్టి సహకార సంఘాన్ని కర్షక పరిషత్‌కు అప్పచెప్పడమా, కర్షక పరిషత్‌ను సహకార సంఘానికి అప్పచెప్పడమా లేక ఈ మొత్తం కన్‌ఫ్యూజన్‌కు మాకు అప్పచెప్పడమా? లీగల్‌గా ఒక చట్టం పాస్ చేసి, టెక్నికల్‌గా, లీగల్‌గా ఈ షుగర్ ఫ్యాక్టరీస్‌ను తిరిగి ఎన్నుకోబడిన సహకార సంఘాలను పునరుద్ధరణ చేస్తాము అని చెబుతారా? చెప్పమనండి. లేదా కర్షక పరిషత్ అంటారా కన్‌ఫ్యూజన్ వస్తున్నది. రెండు విధానాలు ఏమిటి? తేడాలు ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :—అప్పచెప్పడం అనేది సమస్య లేదు. ఎలక్షన్స్ అయిన తరువాత ఆటోమాటిక్‌గా కో-ఆపరేటివ్ మెంబర్స్ ఉంటారు. కో-ఆపరేటివ్ మెంబర్సుకు అప్పచెప్పడం కాదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—కర్షక పరిషత్తుకు అప్పచెప్పడం ఏమిటి? దానికి అప్పచెప్పడానికి ఆస్కారం ఏమిటి? మా రోదన అరణ్య రోదనేనా? కర్షక పరిషత్తు, సహకార సంఘం ఒకటేనా? తేడా ఏమిటి? - తేడా లేదు అని చెప్పమనండి.

శ్రీ ఎం. బాగారెడ్డి :—స్పీకర్ సర్, క్లియర్ కావాలి అనే ఉద్దేశ్యంతో తమరు ఇంటర్‌ఫియర్ అయ్యారు. మంత్రిగారు సమాధానం చెబుతూ 'కానీ' అనే మాట వాడిన తరువాత కన్‌ఫ్యూజన్‌గా ఉంది. క్లియర్‌గా ఎన్నికలు పెట్టి ఎలక్టు అయినవారికి ఈ ఫ్యాక్టరీస్ అప్పచెప్పడం అనేది ఒక మాట. ఈ ఎన్నికలు ఎప్పుడు పెడతారు?

మిస్టర్ స్పీకర్ :—ఆటోమేటిక్లీ ఫార్మర్స్ ఓనర్సు అవుతారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :—తమరు చెబుతున్నారు. మంత్రిగారినుంచి కన్ ఫ్యూజన్ లేకుండా సమాధానం రావాలి. మహారాష్ట్ర సిస్టంను ప్రయిజ్ చేసిన మంత్రిగారు దానిని ఇంప్లిమెంటు చేస్తారా ?

Mr. Speaker :—Unless the Legislative Assembly changes the Act, the Minister cannot change it.

Sri Ch. Rajeswara Rao :—The Minister is bound to reply to this question. The problem is that the Government is handing over the sugar factories to the farmers. It is not the question now.

Mr. Speaker :—After the elections, automatically, they will be handedover to the farmers. According to the cooperative Act, will be conducted. The factories will be handedover to those farmers who are the members of the factories.

## Quackery

8—

4699-Q.-Sarvasri J.R. Pushparaju (Tadikonda), A. Laxminarayana (Miryalaguda), K. Bojji (Bhadrachalam), B. Hanumantha (Palair) N. Raghava Reddy, S. Chandramouli (Chirala), A. Madhava Reddy (Bhongir), K. Adenna (Santhanutalapadu) G. Nagi Reddy, V. Kesanna (Gorantla), Allaoi P. Rajakumar (Secunderabad) and Ch. Ramachandra Rao :-Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that Quacks are practising in Medicine on large scale without appropriate qualifications ; and

(b) the measures taken to check the mushroom growth of Quacks?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. ఎం.ఎస్. ఎస్. కోటేశ్వరరావు) :—
(ఎ) అవునండి.

(బి) 1968, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టిషనర్ల రిజిస్ట్రేషన్ చట్టంలోని 20, 22 విభాగాలు ఈ నాటు వైద్యులను నిషేధిస్తూ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించిన వారిని శిక్షించేందుకు వీలుకల్పిస్తున్నాయి. అయితే రాష్ట్ర వైద్య చట్టం సవరిస్తూ తగిన శాసనం ప్రవేశపెట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సలహా యిచ్చినందువల్ల పై విభాగాన్ని ఏ తేదీనుండి అమలు పరిచేది ప్రకటించ లేదు. ఈ సవరణ మూలంగా నిర్ణీత తేదీకి పూర్వం 10 సంవత్సరాల కంటే తక్కువ కాని కాలంపాటు అధునిక వైద్యం చేస్తున్నవారిని అధునిక వైద్యం కొనసాగించడానికి అనుమతించేందుకు వీలు కలుగుతుంది. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :—ఈ రాష్ట్రంలో గుర్తింపు పొందిన వైద్యులు కాకుండా నాటువైద్యం చేసేవారు దాదాపు 60, 70 వేల మంది ఉన్న మాట యథార్థం. ప్రజలు కూడా వారిని నమ్ముకుని వారితో వైద్యం

చేయించుకొంటున్నారు. ఇలాంటి సందర్భాలలో చాలా సెన్సిటివ్‌గా ఆలోచించి నాటు వైద్యాన్ని పూర్తిగా నివారించలేము. అదే విధంగా వారు చేసిన వైద్యం వల్ల ప్రజలు పడే ఇబ్బందులు తొలగించలేము. వారికి కొంత ట్రైనింగు ఇచ్చి ఆ విధంగా ట్రైనింగు పొందినవారి ద్వారా వైద్యం జరిగేలా ప్రభుత్వం విధాన నిర్ణయం చేస్తుందా ? వారిని సపరేట్ చేయలేము.

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :—ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్ళు సిలబస్‌నుబట్టి ఆ స్టాండర్డ్సని బట్టి మెడికల్ గ్రాడ్యుయేట్స్‌ని తయారుచేయడం జరుగుతుంది. వారు మోడరన్ మెడిసిన్స్ వాడడానికి, ఆ పద్ధతులు అవలంభించడానికి వారికే అనుమతి లేదు. అయితే వారి దగ్గరా, వీరి దగ్గరా ట్రైనింగు అయి, ఏదో చూసి నేర్చుకొని కాంపౌండర్ పని చేసినవాళ్ళు కానీ, లేదా రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్స్, ప్రైవేటు మెడికల్ ప్రాక్టిషనర్స్ దగ్గరనుంచీ సర్టిఫికెట్స్ తీసుకొన్నవాళ్లు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ వైద్యులు ఉంటున్నారు. వీరికి కొంత అనుభవం ఉంటుంది కనుక 10 సంవత్సరాలు అనుభవం ఉన్నవారికి ఏదయినా ఒక టెస్ట్ పెట్టాలి. 1968లో వీళ్లను నిషేధిస్తూ ఒక చట్టం చేయడం జరిగింది. ఆ చట్టం ప్రకారం వీళ్ళు మోడరన్ వైద్యం చేస్తుంటే వారు శిక్షకు అర్హులు. అయితే కేంద్ర ప్రభుత్వం లీనియంట్‌వ్యూ తీసుకొని, చేసిన చట్టం అబేయన్స్‌లో పెట్టడం. రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాయడం కూడా జరిగింది నాటు వైద్యం విషయంలో. అయినప్పటికీ కూడా ఆ చట్టాన్ని అమలు జరపకుండా, నోటిఫికేషన్ లేకుండా అబేయన్స్‌లో పెట్టడం జరిగింది. అయితే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టాండర్డ్సును మెయిన్‌టెయిన్ చేయడం, సూపర్‌వైజ్ చేయడం బాధ్యతగా తీసుకొని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు ఎట్టిపరిస్థితిల్లోను రిజిష్టరు చేయడానికి వీలులేదని, రికమెండేషన్ చేయడానికి వీలులేదని అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ విషయంలో వివాదం సాగుతోంది. మొత్తం దేశ వ్యాప్తంగా ఉన్న సమస్య కాబట్టి మెడికల్ కౌన్సిల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తీసుకోవలసిన నిర్ణయం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—స్వాతంత్ర్యం వచ్చి 40 ఏళ్ళు అయింది. ఇంత కాలం అయిన తరువాత కూడా నాటు వైద్యం తీసుకొని కాన్పు పోగొట్టుకోవడం, కళ్లు, పళ్లు పోగొట్టుకోవడం, ప్రాణం మీదకు తెచ్చుకోవడం జరుగుతోంది. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్లు గ్రామ గ్రామానికి వైద్యం ప్రొవైడ్ చేయగలిగే స్థితిలో లేము. కనీసం 10 సంవత్సరాలు అనుభవం అంటే గ్రామానికి ఒకరినో ఇద్దరినో తీసుకొని ఆరు నెలలో, సంవత్సరం పాటో ట్రైనింగు పెట్టి, సర్టిఫికేట్ ఇచ్చి ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉండేలా చేయడానికి ప్రభుత్వం పూనుకొంటుందా? మండలంలో పెట్టాము అంటే మండలాలు కనీసం 10, 15 కి.మీ. దూరం ఉన్నటువంటి సందర్భాలున్నాయి. ఈ లోగా ప్రాణం పోతుంది. అటువంటి సందర్భంలో కనీస ప్రాథమిక చికిత్స అందజేసే పద్ధతులు చేయవలసి ఉంటుంది. అందుకే జనం వీళ్ల దగ్గరకు పోతున్నారు. అత్యధిక జనాభా నాటు వైద్యం ద్వారా వైద్యం చేయించు

కొంటున్నారు. వీరిని గుర్తించి ట్రైనింగు ఇచ్చి ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చేలా చేస్తారా ? 50 రూపాయలు హెల్త్ వర్కర్స్‌కి ఇస్తున్నారు. అలాంటి వారిని ఒక చోట ఒక పూల్ లాగా చేసి ఊరికి ఒకరినో, ఇద్దరినో పెట్టి ట్రైనింగు ఇస్తే బాగుంటుంది. ఏ.ఎన్.ఎమ్. పేరు మీద ఇద్దరున్నారు. జనాభాని బట్టి వీరిని పోస్ట్ చేయడానికి ప్రభుత్వం పరిశీలన చేయవలసిన అవసరం ఉంది.

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:— పార్లమెంటులో ఒక కమిటీని లోక్‌సభలో ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా రాజ్యసభ కూడా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు రాఘవరెడ్డి గారు చెప్పినట్లుగా అదే విధంగా ట్రైనింగు ప్రోగ్రాం పెట్టి గుర్తింపు ఇవ్వాలని సిఫారసు చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్ వేసిన ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా ఈ విధమైన రికమెండేషన్ చేసింది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్‌లో యాక్ట్ ఉంది. ఆ యాక్ట్ ప్రకారం క్వాలిఫికేషన్ లేనిదే మందులు వాడడానికి వీలు లేదు. ఎన్నో ప్రతిబంధకాలున్నాయి. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇద్దరూ కలిసి సంప్రదించుకొని దీని విషయంలో చర్య తీసుకొంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఏ విధమయిన అభ్యంతరం లేదు. ఈ విషయంలో గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో......

9-30 a. m. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ప్రభుత్వం ఏమి చేస్తున్నది ?

మిస్టర్ స్పీకర్ :—సెంట్రల్ గవర్నమెంట్ చేయవలసిన పని. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వుంది. వాళ్ల పర్మిషన్ లేనిది స్టేట్ గవర్నమెంట్ చేయడానికి. వీలు లేదు. కరస్పాన్‌డెన్స్ జరుగుతూ వున్నది కూడా అదే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— స్టేట్ గవర్నమెంట్ కనీసము సూచనలు అయినా చేయవచ్చు గదా ?

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు : — ఇలాంటి పరిస్థితి వున్నది. ఇలా ట్రైనింగ్ పెడతామని కనీసపు డిప్లమా ఇస్తామని చెప్పవచ్చు. ఈ సభలోని 221 మంది శాసన సభ్యులు దీనిని బలపరుస్తూ చెన్నారెడ్డి గారి ప్రభుత్వానికి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఒక ఎక్స్‌పర్టు కమిటీని వేసి, వారికి ట్రెయినింగ్ ఇచ్చి, సపరేట్ రిజిష్టర్ పెట్టి, వాళ్లతో సమానంగా కాకుండా వేరే సెపరేట్ రిజిస్ట్రేషన్ చేయమని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి, కేంద్రప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, డ్రగ్స్ మరియు కాస్మటిక్స్ యాక్ట్ రెండూ ప్రతిబంధకాలుగా వున్నాయి. అవి రెండూ మార్చనిదే ఏమీ చేయడానికి వీలు లేదు.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్) :—కేంద్ర ప్రభుత్వం యొక్క చట్టాల ప్రకారంగా ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ వారి అభ్యంతరాలు తరువాత డ్రగ్స్ కంట్రోల్ చట్టం ఇవి అడ్డం వస్తున్నవని అంటున్నారు. ఆ ప్రతిబంధకాలను తొలగించే నిమిత్తం కేవలం కాగితాల మీద కరెస్పాండెన్స్ నడిపే బదులు ప్రత్యేకంగా ఒక ప్రతినిధి వర్గంగా ప్రభుత్వం పైపు నుంచి పోయి వర్ మూఢ

చేసి మారుస్తారా ? రెండవది రాష్ట్ర ప్రభుత్వానికి తమకున్న అధికారాలతో ఆయుర్వేదము ఇలాంటి వైద్య విషయాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొనే అధికారం వుంది. ఆ పరిధిలోనే వాళ్ళకు ఏదయినా ట్రైయినింగ్ యివ్వడానికి పూనుకొంటారా ?

డాక్టర్ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు:— అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించే విషయంలో సెంట్రల్ హెల్త్ కౌన్సిల్ మీటింగ్ జరిగినప్పుడు నేను స్వయంగా అక్కడ కేంద్ర హెల్త్ మినిస్టర్ గారితో మాట్లాడడం జరిగింది. పెద్ద డిబేట్ జరిగింది. ఆ డిబేట్‌లో కూడ మెడికల్ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. తరువాత ఈ ఆయుర్వేద మరియు యునాని, హోమియోపతి విషయానికి సంబంధించి ఇక్కడ ఆయుర్వేద మరియు హోమియోపతి బోర్డు నియామకం అయిన ఒక ఏజెన్సీ వున్నది. వాళ్ళకు గుర్తింపు యివ్వడానికి 10 సంవత్సరముల నాటు వున్న వారికి మూడు పరీక్షలు పెట్టి ఆ పరీక్షలలో ఏ ఒక్క దానిలో పాస్ అయివున్నా సరే వాళ్ళకు గుర్తింపు ఇచ్చే పద్ధతి వుంది. అయితే కొంత ముందుగా రెండు పరీక్షలు జరిగినాయి. దానిలో పాస్ అయిన వారికి గుర్తింపు ఇవ్వడం జరిగింది. కొంత మందికి మూడవ పరీక్ష కూడా పెడుతున్నాము. దేశవాళీ వైద్య విషయంలో ఇలాంటి పద్ధతి లేదు.

మిస్టర్ స్పీకర్ :— అతనికి క్వాలిఫికేషన్ లేకపోతే ప్రాక్టీస్ చేయడానికి అర్హుడు కాదు. అది చట్ట బద్ధంగా వుంది. క్వాలిఫైడ్ కాని వ్యక్తి మీద ఎవరైనా డామేజ్ కేసు వేయవచ్చును. అలాంటప్పుడు ఎలా ప్రభుత్వం చట్ట బద్ధంగా ఎలౌ చేస్తారు ?

శ్రీ ఎం. ఓంకార్ :— మానవ సమాజం పుట్టినప్పటి నుంచీ ఈ నాటు వైద్యం వుంది. ఆధునిక వైద్యం ఈ మధ్యనే పుట్టుకవచ్చింది. ఆ రకంగా లెక్క పెట్టినట్లయితే ఆధునిక వైద్యుల చేతులలో చచ్చి, నాటు వైద్యుల చేతులలో బ్రతికే వారి సంఖ్య ఎక్కువగా వుంది. పార్లమెంట్ వారు ఒక సభా కమిటీని వేశారు. వాళ్ళందరు దీనికి అనుకూలంగా చేశారు. ఇటు ఇండియన్ కౌన్సిల్ వాళ్ళు అభ్యంతరం పెట్టినారు. ఈ డ్రగ్స్ కంట్రోల్ కాదు. ఒకటి అడ్డం వస్తున్నదని అన్నారు. మరి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ మాటను వారు ధిక్కరిస్తూ వున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏమయినా చొరవ తీసుకొంటుందా ? ప్రేక్షకులలా చూస్తూ వూరుకొంటుందా ? కేంద్ర ప్రభుత్వాన్ని కదలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకొంటుందా ?

డాక్టర్ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :—రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా వారితో డిస్కస్ చేయడం జరిగింది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కేంద్ర ప్రభుత్వం ఒప్పించవలసిన అవసరం వుంది, డ్రగ్ కాస్మొటిక్స్ యాక్టును అమెండ్ చేయవలసిన అవసరం వుంది.

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్ (సంపర) :— చైనాలో బేర్ ఫూట్ డాక్టర్స్ అనే సిస్టమ్ వున్నది. దాని ఆనవాయితీగా రాజ్‌నారాయణ్ గారు జనతా ప్రభుత్వం వున్నప్పుడు గ్రామీణ వైద్యులనే సిస్టమ్ ఏర్పరిచారు.

అప్పుడే ప్రాంతీయంగా ఒక పంచాయతీ కానీ, ఎవరికయినా వీరికి అనుభవం వుందని సర్టిఫై చేసి పంపితే వారికి కనీస శిక్షణ యిచ్చి ముఖ్యంగా కావలసిన మందులు వుపయోగించుకొనే అధికారం ఇచ్చి ఒక పద్ధతిగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాబ్లమ్ సాల్వ్ చేయడానికి అవకాశం వుంటుంది. ఆ దృష్టితో ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

డాక్టర్ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— అలాంటి సిస్టమ్ కూడా భూషణ్ రావుగారు డైరెక్టర్‌గా వున్నప్పుడు ఆర్. ఎం. పి. లని ఒక సగాదు వారాలు ట్రెయినింగ్ ఇచ్చి సర్టిఫికేట్స్ ఇవ్వడం జరిగింది, అయితే దానిని ఒక పరిమితి వరకు అనుమతించవచ్చు కానీ అన్ని మందులు వాళ్లు యివ్వడం, వాళ్ళు చేయడం మొదలు పెడితే చాలా యిబ్బంది, రోగికి ప్రమాదం జరిగే పరిస్థితి వున్నది. ఒక పరిమితము వరకు మాత్రమే అలౌవ్ చేయడానికి రెకమెండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రెకమెండ్ చేస్తూ పంపడము జరిగింది.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— ఇంతవరకు నాటు వైద్యాన్ని రికగ్నైజ్ చేయమని చాలా మంది సభ్యులు ఒత్తిడి చేస్తూ వున్న విషయం వినడం కూడా చాలా శోచనీయంగా వున్నది. గౌరవనీయ సభ్యుడు శ్రీ ఓంకార్‌గారు ఆధునిక వైద్యం ఇప్పుడు వచ్చిందని అంటున్నారు. ఆధునిక వైద్యము వలననే ఆయన బ్రతికి బైట పడినారనే విషయము ప్రజలందరికి తెలుసు. మరి ఈ దినం నాటు వైద్యులకు లైసెన్సు యివ్వమని అనడం చంపడానికి లైసెన్స్ యివ్వడం అవుతుంది. మరి గౌరవనీయులైన మంత్రిగారు కూడా డాక్టర్‌గారే. ఎందుకు ఖరా ఖండిగా ఖండించి లైసెన్స్ యిచ్చే దానికి వీలు లేదు, యిస్తే చంపేదానికి లైసెన్స్ యిచ్చినట్లు అవుతుందని ఎందుకు చెప్పలేరు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అనేది అథారిటీ. వైద్యం చేయడానికి ఎవరు అర్హులుగా వుంటారనేది వాళ్ళే నిర్ణయించాలి. అటువంటిది కేంద్ర ప్రభుత్వం మౌనంగా వుంది. రాష్ట్ర ప్రభుత్వం చేయమంటూ అని సభ్యులు చెప్పడం శోచనీయంగా వుంది. నాటు వైద్యానికి లైసెన్సు యివ్వకుండా వుండడం ఉత్తమము. దాని మీద ఏమి ఇస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— అజెండాన్స్‌లో పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేయవలసింది చేసింది.

డాక్టర్ ఎం వి. మైసూరారెడ్డి :— పై విషయంలో ఏమి ఇస్తారా ?

డాక్టర్ ఎం ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— గౌరవ సభ్యులు చెప్పిన వాదన కూడా నిజమే. అయితే గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యం కలుగజేయడానికి వీళ్ళ అవసరమున్నది. కొన్ని డ్రగ్స్ మాత్రం వాళ్ళు వాడుకోవడానికి వీలు లేకుండా చేశారు. సాధారణంగా చిన్న, చిన్న కంప్లయింట్స్ అన్నిటికి మందులు వాడే అవకాశముంది. వైద్యం చేయడానికి హెల్తు వాలంటీర్ గైడ్స్ ఇంతకు ముందే వున్నారు. అదే పద్ధతిలో వీళ్ళకు రికగ్నిషన్ యివ్వాలనే ఆలోచన తప్ప డిగ్రీ సర్టిఫికేట్స్ యివ్వాలనే ఆలోచన లేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :—ఇప్పుడు ఆర్.ఎం.పి. ఎల్.ఎం.పి.లను గౌరవనీయ అధ్యక్షుడిగా నేను ఇదే సమస్య మీద గత సెషన్‌లో మంత్రిగారి దగ్గరకు తీసుకువెళ్ళడము జరిగింది. ఈ క్వాలిఫైడ్ డాక్టర్స్ ప్రైమరీ హెల్తు సెంటర్స్‌కు ఎంత మంది వెళ్ళుతున్నారు. కనీసము రిమోట్ విలేజస్‌లో ఒక డాక్టర్ కూడా లేరు. అలాగే కాళ్ళకు దెబ్బతగిలితే కట్టు కట్టే నాధుడే లేని పరిస్థితి వున్నది. కేవలం క్వాలిఫైడ్ డాక్టర్స్ పట్టణాలకే పరిమితమయిపోయి డబ్బు సంపాదించే ధ్యాసలోనే వున్నారు. దానికి భిన్నంగా ఈ వాళ్ళు కనీసం ప్రాథమిక వైద్యం అందిస్తున్నారంటే ఈ ఆర్.ఎం.పి. ఎల్.ఎం.పి.ల వలననే జరుగుతున్నది. 10 యేళ్ళ సర్వీసున్న వాళ్ళకు మెడ్యూకల్ డిగ్రీస్ వాడకుండా వాళ్ళను ప్రాథమిక వైద్యం అందించే దానికి ఆరు నెలలో, మూడు నెలలో ప్రైమరీ హెల్తు సెంటర్స్‌లో కానీ ఎక్కడయినా సర్టిఫికేట్ యిప్పించే ఏర్పాటు చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—సెంట్రల్ గవర్నమెంట్ సజెస్ట్ చేసింది.

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వర రావు :—సెంట్రల్ గవర్నమెంట్ సజెస్ట్ చేసినా, ఏమి చేసినా మెడికల్ కౌన్సిల్ ఒప్పుకోనిదే కాదు.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి :—పల్లెటూరిలో ముఖ్యంగా పేదరికంతో బాధపడే వాళ్ళు అమాయకత్వం వల్ల ఫేల్ అవుతున్నారు. నాటు వైద్యం ఎంత ప్రమాదమయినదో, సమాజానికి ఎంత హాని చేస్తున్నదో, ముఖ్యంగా ఆపరేషన్ లేకుండానే వరబీజాలు నయము చేస్తామని చెబుతున్నారు.

Mr. Speaker :—There are certain matters, which can be better dealt with by State Government.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి :— వాళ్ళు రహస్యంగా చేయించుకోడానికి తలపెట్టినప్పుడు ప్రాణాలు కూడా పోతున్నాయి. దీని గురించి ఏమి చర్య తీసుకొంటారు ?

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్షా, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ విషయంలో, డాక్టర్ చెన్నారెడ్డిగారు వున్నప్పుడు 221 మంది సంతకాలు పెట్టి యివ్వడం విషయంలో, మైసూరా రెడ్డిగారి వుద్దేశం, అప్పుడు హ్యూమనిటేరియన్ దృష్టితో ఆ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. సెంట్రల్ మెడికల్ కౌన్సిల్ ఒప్పుకోకపోయినా కూడా, మహారాష్ట్రలో యీ విధంగా తీసుకున్నట్లుగ తెలుస్తున్నది. అది వాస్తవమేనా ? అదే విధంగా ఇక్కడ కూడా తీసుకోడానికి అభ్యంతరమేమైనా వుందా ? 9-40 a. m.

మిస్టర్ స్పీకర్ :—దానికి సంబంధించిన సమాచారం వారు తెప్పించవలసి వుంటుంది.

శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి) మంత్రిగారు సెలవిచ్చినట్లుగా గత ప్రభుత్వంలో కొన్ని ఆర్.ఎం.పి. పోస్టుల సమితివైజ్‌గా, నాలుగైదు పెద్ద గ్రామాలలో యిచ్చారు. వేతనం వారికి నాలుగైదు వందల కంటె వున్నట్లు

లేదు. సమితులలో యిప్పుడు ఆ పోస్టులున్నవా? పనిచేస్తున్నారా? ఆ సంస్థలు వున్నవా? అవి విఫలత చెందడం వలననే నాటువైద్యులకు అవకాశం కలిగిందేమో. కాబట్టి, ఆ సంస్థలను ప్రభుత్వం పని చేయిస్తుందా?

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :—లోకల్ బాడీస్ లో, జిల్లా పరిషత్తులు, సమితుల అధ్వర్యంలో, గౌరవసభ్యులు చెప్పినటువంటి డిస్పెన్సరీస్ వున్నవి, వారికి వంద రెండువందలు ఆనరోరియమ్ పే చేస్తున్నారు. అయితే, వారిని ఫస్ట్ ఎయిడ్ వరకు వినియోగించుకోవచ్చునుగాని, వేరే వాటికి వైద్యానికి వారిని వుపయోగించుకోవడం ప్రమాదం మన రాష్ట్రంలో వున్నది అన్నారు. వారే విడిగా యిచ్చింది ఇన్ఫర్మేషన్ లేదు. దాని గురించి కూడా తెలుసుకోవడం జరుగుతుంది.

Dr. Md. Vizarat Rasool Khan (Asifnagar) :–Mr. Speaker Sir, The quacks are practising in Allopathic Medicine without proper qualifications, in City and rural areas. These quacks do not know the actual composition of a medicine, as they have not studied pharmocology etc. They are even giving the injections of B-1 and B-6, without keeping with them the anti-dose. can these RMPs allowed to practise and use allopathic medicines?

Mr. Speaker :–The Minister has already agreed with such at opinion ; where is the dispute?

No. 9 is postponed.

Raw Wool

10—

*692:–Q-Sri C. Ramchandraiah:—Will the Minister for Textiles be pleased to state:

(a) the quantity of raw wool available in the State and the quantity utilised locally;

(b) whether it is a fact that traders from other States are purchasing the wool at cheaper rates; and

(c) whether there is any proposal to establish a Wool Board as is done in Karnataka?

జవుళి శాఖ మంత్రి, (శ్రీ ఎం. కాశిరెడ్డి):—(ఎ) ఆంధ్ర ప్రదేశ్ లో వార్షికంగా ఉత్పత్తి అవుతున్న ఉన్ని పరిమాణం 40 లక్షల కిలో గ్రాములు, అందులో సుమారు 10 లక్షల కిలోగ్రాముల ఉన్నిని స్థానికంగా వినియోగించ మవుతున్నది.

(బి) స్థానిక వ్యాపారులు, సాధారణంగా సంప్రదింపుల ద్వారా నిర్ణయించిన రేటు ప్రకారం, గొర్రెల కాపరుల నుండి ముడి ఉన్నిని కొనుగోలు

చేస్తున్నారు. స్థానిక వ్యాపారులు తాము కొనుగోలు చేసిన ఉన్నిని మరల, పరస్పరం అంగీకరించిన ధర మేరకు, మన రాష్ట్రంలోని వ్యాపారులకు ఇతర రాష్ట్రాల వారికి అమ్ముతుంటారు.

(సి) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ సి. రామచంద్రయ్య:—స్పీకర్ సర్, మంత్రిగారు మన రాష్ట్రంలో ఉన్న వార్షిక ఉత్పత్తి 40 లక్షల కి. గ్రా. అన్నారు. మాకు తెలిసిన ఇన్ ఫర్మేషన్ ప్రకారం 80, 90 లక్షల కి. గ్రా. వరకు ఉంటుందని ఒక ఆర్గనైజ్డ్ సెక్టర్ లేకపోవడంవలన, ఇతర రాష్ట్రాల నుంచి యిక్కడకు వచ్చి పర్చేజ్ చేస్తున్నారు. వారికి రెమ్యూనరేటివ్ ప్రైస్ రావడంలేదు, కాబట్టి ప్రభుత్వమే ఊలు అవైలబుల్ అయ్యే చోట్ల పర్ చేసింగ్ సెంటర్స్ పెట్టి, వారికి రెమ్యూనరేటివ్ ప్రైస్ వచ్చే వీలు కల్పిస్తుందా? రెండవది-ఊలు ప్రాసెసింగ్ యూనిట్ పెట్టే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం ముందు వున్నదా?

శ్రీ ఎం. కాశిరెడ్డి:—ఊలు ప్రాసెస్సింగ్ యూనిట్ పెట్టే వుద్దేశం లేదు. అయితే, కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా యిక్కడ ఊలు బోర్డు అనేది పెట్టడానికి సంబంధించి పరిశీలనలో వుంది. దీని కొరకు 1981లో ఒక కమిటీని వేశారు. వారు రిపోర్టు కూడా యిచ్చారు. ఆ రిపోర్టు పరిశీలనలో వుంది.

మిస్టర్ స్పీకర్:—ప్రశ్నలు, సమాధానాలు ముగిసినవి.

## Codolence Motion

re: Demise of Sri Kotha Raji Reddy, former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్:—సంతాప ప్రతిపాదన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొత్త రాజిరెడ్డిగారి మృతిపట్ల యీ సభ తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ కొత్త రాజిరెడ్డిగారు చాలా ఉత్తములు, సాధుస్వభావం గలవారు, కవి, నైతిక విలువలుగల రాజకీయ నాయకులు, ప్రజాసేవకే అంకితమైన వ్యక్తి, శ్రీ రాజిరెడ్డిగారు తొలుతగా 1983 సంవత్సరంలో హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు, గత కొద్దికాలంగా వారు అస్వస్థులుగా ఆసుపత్రిలో చికిత్సతీసుకుంటూ మరణించారు. వారి మరణం చాలా విచారకరమైనది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(గౌరవనీయులైన సభ్యులంతా తమ స్థానాలలో రెండు నిముషాలు నిలుచుని, మౌనం పాటించారు).

Mr. Speaker:—Calling Attention regarding Conversion of Girijans and others into Christianity by (Cross and aware) in Rural areas, is postponed at the request of the Member, and will be taken up on some other date.

Papers laid on the table of the House

Mr. Speaker:--The following papers are deemed to have been laid on the Table of the House.

1. A.P. Interest free Sales Tax loans for Industries (Imposition of Ceiling) Ordinance, 1987.

A copy of the Andhra Pradesh Interest Free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No.1 of 1987) as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India.

2. Tenth Annual Report of A.P. State Film Development Corporation Limited for 1984-85.

Copy of the tenth Annual Report for 1984--85 of the Andhra Pradesh State Film Development Corporation Limited as required under section 619-A of the Indian companies Act 1956

3. Annual Report of Hyd. Allywn Ltd, for 1985-86.

Copy of the 44th Annual Report for 1985-86 of the Hyderabad Allwyn Limited company together with the Audit Report and the comments of the comptroller and Auditor-General of India. in compliance with section 619 A (3) of the Indian companies Act, 1956.

4. A.P. Municipal Laws (Amend) Ordinance 1987.

Copy of the Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 1987 (A.P. Ordinance No.2 1987) as required under sub-clause (a) of clause (2) of article 213 of the constitution of India

## PRESENTATION OF THE REPORT OF THE COMMITTEE ON ESTIMATES

Mr. Speaker:—The following reports deemed to have been laid on the Table of the House.

Fourth Report of the Committee on Estimates (1985-87) on the Revised Classification of the Budget and Accounts and Re-structure Demands for Grants.

Mr. Speaker :--The House is adjourned to meet again at 11-00 a. m. today.

The House adjourned at 9-50 a.m. to meet again at 11-00 a.m. on 21-3-87.

The House re-assembled at 11-00 1
(Mr. Speaker in the Chair)

## PRESENTATION OF THE BUDGET FOR 1987-88 (VOTE ON ACCOUNT)

Mr. Speaker:—Now, the Minister for Finance will present the Budget for 1987-88 (Vote on Account).

ఆర్థిక మంత్రి శ్రీ సి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా మహాశయా, 1987-88 సంవత్సరానికి గాను—ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపు తాత్కాలిక బడ్జెట్‌ను సభ వారికి సమర్పిస్తున్నాను.

ఏడవ పంచవర్ష ప్రణాళికలో సంక్లిష్టమైన మధ్య సంవత్సరంలో మనం ప్రవేశించాం. ఏడవ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో పెట్టిన పెట్టుబడులపట్లా సాధించిన విజయాలపట్లా సంతృప్తిని ప్రకటిస్తూ — మన ప్రధాన ప్రగతి లక్ష్యాల సాధనకు కృత నిశ్చయంతోనూ, ఆశావాదంతోనూ భవిష్యత్తులోకి తొంగి చూస్తున్నాం. దారిద్ర్య నిర్మూలన; సాంఘిక—ఆర్థిక అసమానతల తొలగింపు ; రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికీ, ప్రగతికీ సుదృఢమైన, పటిష్ఠమైన పునాదులు వెయ్యటం—ఇవి స్థూలంగా మా లక్ష్యాలు.

గ్రామీణ ప్రాంతాల్లో మండల, జిల్లా ప్రజా పరిషత్తులకూ, పట్టణ ప్రాంతాల్లో మునిసిపాలిటీలకూ, విజయవాడ ; విశాఖపట్నం నగర పాలక సంస్థలకూ జరిగిన ఎన్నికలు - మొత్తమ్మీద ప్రశాంతంగానూ, ప్రజాస్వామ్య విధానానికి అనుగుణంగానూ జరిగినందుకు నాకు సంతోషంగా వుంది. ఈ ఎన్నికల ఫలితాలు-ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల్లో గల ఔచిత్యాన్ని రుజువు పర్చడమే కాకుండా, ఈ కార్యక్రమాలను మరింత దీక్షతోనూ, మరింత వేగంగానూ అమలు పర్చడానికవసరమైన ప్రోత్సాహాన్ని, చేయూతని, ఉత్తేజాన్ని మాకు కలిగించాయి. ఈ ఎన్నికల్లో గెలిచిన వారందరినీ అభినందిస్తూ, రాష్ట్ర ప్రజల సేవకు వారు జరిపే కృషిలో విజయం సాధించగలరని ఆకాంక్షిస్తున్నాను.

రాష్ట్రంలో 'విలక్షణమైన ప్రగతి' సాధనకు గత నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి గౌరవనీయులైన సభ్యులకు తెలుసు. చర్విత చరణం చెయ్యకుండా, ఈ చర్యల్లో ప్రధానమైన ఏడింటి గురించి మాత్రం ఇక్కడ ప్రస్తావిస్తాను. (1) బియ్యం ; బట్టలు ; ఇళ్ళు సబ్సిడీ ధరలపై ఇవ్వటం ద్వారా పేదలకు తక్షణ సహాయం అందజేయ్యటమే కాకుండా,

వారి ఉత్పాదక శక్తినీ కొనుగోలుశక్తినీ పెంచటం ; (2) ముఖ్యంగా సేద్యపు నీరు ; విద్యుచ్ఛక్తి రంగాల్లో ఆర్థికపరమైన ప్రాథమిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ; (3) అనావృష్టి పీడిత ప్రాంతాల్లో ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందించటం ; (4) సాంఘిక, ఆర్థిక ప్రాథమిక వ్యవస్థల విస్తరణ, వికేంద్రీకరణ ; (5) ప్రభుత్వం కల్పించే సదుపాయాలనూ అందించే సేవలనూ ప్రజల చేరువకు తీసుకెళ్ళే ఉద్దేశంతో రెవెన్యూ పాలన; అభివృద్ధి పాలనకు మండల విభాగాల ఏర్పాటు ద్వారా వ్యవస్థాపరమైన మార్పులు ; (6) బలహీన వర్గాల అభివృద్ధి : సంక్షేమం ; (7) ప్రజల విద్యా, సాంస్కృతిక పురోగతి. జీవనోపాధికోసం రేయనక, పగలనక పరిశ్రమించే శ్రామికుల ; కార్మికుల ఆర్థిక ప్రగతికీ, సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదన్న సత్యాన్ని ఈ విధానాలూ కార్యక్రమాలూ స్పష్టం చేస్తాయి.

పేదలు ; సమాజంలోని బడుగు, బలహీన వర్గాలు ; కొన్ని దశాబ్దాలుగా ప్రణాళికా ప్రగతి ఫలితాలు లభించని షెడ్యూల్డు జాతులు ; షెడ్యూల్డు కులాలు ; వెనుకబడిన తరగతులు — వీరి ఆర్థికాభ్యుదయానికీ, సంక్షేమానికీ మున్నెన్నడూ లేనంతగా ప్రభుత్వం దీక్ష బూనింది. ఈ వర్గాల సంక్షేమానికనువైనవిగా రుజువైన విధానాలనూ కార్యక్రమాలనూ మరింత పటిష్టంగా అమలు పర్చాలన్నదీ, వారి సంక్షేమం కోసం కొత్త కార్యక్రమాలు చేపట్టాలన్నదీ మా సంకల్పం.

అభివృద్ధి కృషి ఈ వర్గాల సంక్షేమానికనుకూల మార్గాన సాగించాలన్న ప్రభుత్వ కృత నిశ్చయం—1987-88 వార్షిక ప్రణాళిక ; వచ్చే సంవత్సరాల వార్షిక ప్రణాళికా ప్రతిపాదనల్లో స్పష్టంగా ప్రతిఫలించాలన్నది మా నిర్ణయం. ఈ వర్గాల వారు సాంఘికంగానూ ఆర్థికంగానూ కూడా స్వతంత్రులై, స్వయం శక్తి సాధించేవిధంగా—శాశ్వత ప్రాతిపదికపై వారి అభ్యుదయానికవసరమైన సహాయ సహకారాలందించటం మా లక్ష్యం. ఈ లక్ష్య సాధనకనుగుణంగా ప్రస్తుత కార్యకలాపాల్లో తగు మార్పులు చేస్తూ, నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడ్తూ, క్రియాశీలకంగా, సమూలమైన సాంఘిక, ఆర్థిక పరివర్తన సాధించే విధంగా, 1987-88 వార్షిక ప్రణాళికను రూపొందించాం.

గణనీయమైన ఈ మార్పులు తీసుకురావటంతోపాటు, రాష్ట్ర ప్రగతి కవసరమైన మౌలిక ఆర్థిక సదుపాయాలను పెంపొందించడానికూడా ఈ ప్రణాళిక ప్రాధాన్యమిస్తుంది. రాష్ట్రంలో శక్తివంతమైన సాంఘిక, ఆర్థికాభివృద్ధికి-సేద్యపు నీరు ; విద్యుచ్ఛక్తి రంగాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ కూడా పునాదులు వేస్తుంది. ఈ విధంగా-అనేక విధాలైన కార్యక్రమాలద్వారా దారిద్ర్యంపై ఎదురుదెబ్బ తీయడం; అదే సమయంలో ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే అన్ని ఉత్పాదక రంగాల్లోనూ పెట్టుబడులు పెంచడం—ఇదీ మా ఆశయం. సేద్యపు నీరు; విద్యుచ్ఛక్తి; సాంఘిక సంక్షేమం—ఈ మూడూ మా

ప్రధాన కార్య రంగాలు. ఈ మూడు ప్రధాన రంగాలకూ ఈ ప్రణాళికలో అత్యధికమైన తోడ్పాటు లభించగా, మిగతా రంగాలపట్ల కూడా తగుశ్రద్ధ తీసుకోవటం జరిగింది.

ఆవశ్యకమైన మన అభివృద్ధి అవసరాలనూ, ప్రాధాన్యతలనూ దృష్టిలో వుంచుకుని-ప్రస్తుత సంవత్సరపు బడ్జెటు పెట్టుబడి-1,210 కోట్ల రూపాయలుండగా-1987-88 వార్షిక ప్రణాళికా పెట్టుబడిని 1,539 కోట్ల 96 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది.

మన సాంఘిక ఆర్థిక లక్ష్యాలకూ, ప్రాధాన్యతలకూ అనుగుణంగా, ప్రజలకు తగినంతగా సేవ చెయ్యలేని పథకాలకు స్వస్తి పలుకుతూ, ప్రణాళిక, ప్రణాళికేతర అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలన్నిటినీ కూలంకషంగా పరిశీలించే ప్రధాన లక్ష్యంతో- ప్రస్తుత సంవత్సరంలో 'పునరారంభవిత్త విధానం' అన్న నూతన విధానానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ విధంగా పొదుపు చేసిన వనరులను ఇప్పటికేవున్న, కొత్తగా చేపట్టనున్న ప్రయోజనకరమైన పథకాలకై వినియోగిస్తున్నాం; వినియోగిస్తాం.

## ఆర్థిక ధోరణుల సమీక్ష

రాష్ట్రంలోనూ వెలుపలా కూడా ఆర్థిక ధోరణులు మారుతూ వచ్చినప్పటికీ, 1970-71 సంవత్సరపు శాశ్వత ధరల ప్రకారం 1985-86లో రాష్ట్ర నికర ఉత్పాదన 4 వేల 340 కోట్ల రూపాయలుండె. అంతకు ముందు సంవత్సరం కన్నా ఇది 7.3 శాతం ఎక్కువ. 1984-85లో రాష్ట్ర ఉత్పాదన 3.7 శాతం తగ్గింది. ప్రస్తుత ధరల ప్రకారమూ, శాశ్వత ధరల ప్రకారమూ కూడా 1985-86 రాష్ట్ర నికర ఉత్పాదన మున్నెన్నడూలేని స్థాయికి పెరిగింది.

ఇదే విధంగా 1985-86లో రాష్ట్రంలో తలసరి ఉత్పాదన-1970-71 సంవత్సరపు శాశ్వత ధరల ప్రకారం-742 రూపాయలకు పెరిగింది. ఇది అంతకుముందు ఏడాదికన్నా 5.4 శాతం ఎక్కువ. 1984-85లో తలసరి ఉత్పాదన 5.5 శాతం తగ్గింది. 1983-84లో బాగా పెరిగిన తలసరి ఉత్పాదన కన్నా, 1985-86లో తలసరి ఉత్పాదన కొద్దిగా తక్కువ.

కొన్ని సంవత్సరాలుగా, ప్రస్తుత ధరల ప్రకారమూ శాశ్వత ధరల ప్రకారమూ కూడా, రాష్ట్ర నికర ఉత్పాదనలో ప్రాథమిక రంగం వాటా తగ్గుతూ, ద్వితీయ, తృతీయ స్థాయి రంగాల వాటా పెరుగుతూ వచ్చింది. శాశ్వత ధరల ప్రకారం 1980-81లో ప్రాథమిక రంగపు వాటా 48.2 శాతం వుండగా, 1985-86లో ఈ వాటా 42 శాతానికి తగ్గింది. కాగా, ద్వితీయ స్థాయి రంగపు వాటా 1980-81లో 16.2 శాతం వుండగా 1985-86లో 18.3 శాతానికి పెరిగింది. ఇక తృతీయ స్థాయి రంగపు వాటా 1980-81లో 35.6 శాతం వుండగా, 1985-86లో 39.7 శాతానికి పెరిగింది.

ఈ విధంగా రాష్ట్ర ఉత్పాదనలో-ద్వితీయ తృతీయ స్థాయి రంగాల వాటా పెరగటం-వ్యవసాయేతర రంగాల్లో జరిగిన అభివృద్ధినీ, వివిధ రంగాల్లో అనుకూలమైన మార్పులనూ సూచిస్తుంది. ఇప్పటి వరకూ మనం చూసిన దానికంటే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ముందు మరింత ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

1985-86లో రాష్ట్రంలో సాధారణ సగటు వినియోగదారుల ధరలసూచి-అంతకుముందు సంవత్సరంకంటే 4.7 శాతం పెరుగుదలను సూచించింది. శాశ్వత ధరల ప్రకారం రాష్ట్ర నికర ఉత్పాదనసుబట్టి పెరిగిన ద్రవ్యోల్బణం అంచనాలను స్థూలంగా ఇది సూచిస్తుంది. 1986 ఏప్రిల్-నవంబరు మాసాల మధ్య సగటు వాడకందార్ల ధరల సూచి అంతకుముందు ఏడాది అదే కాలంలో కంటే, 9 శాతం పెరుగుదలను చూపింది. అయితే-నిత్యావసర వస్తువుల పంపిణీ కోసం పూర్తిగా సమాయత్తం చేసిన ప్రజా పంపిణీ విధానంవల్లా; చౌక ధరలకు బియ్యం పంపిణీ చెయ్యడంవల్లా, ధరలు పెరుగుదలవల్లా బీద ప్రజలకు కలిగే కష్ట నష్టాలను చాలావరకు నివారించగలిగాం. 1986 అక్టోబరుతో ముగిసిన సంవత్సరంలో-చౌక ధరల దుకాణాలద్వారా రికార్డు స్థాయిలో-21 లక్షల 50 వేల టన్నుల బియ్యం పంపిణీ చెయ్యటం జరిగింది.

రాష్ట్రంలో పదే పదే సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలవల్లా, వాతావరణ పరిస్థితుల ప్రాతికూల్యంవల్లా, వ్యవసాయ రంగం దెబ్బతింటున్నప్పటికీ, ఉత్పాదన ఉత్పాదక ధోరణులు మొత్తంమీద అంత అసంతృప్తికరంగా లేవు. 1985-86తో ముగిసిన అయిదేళ్ళ కాలంలోనూ రాష్ట్రంలో నికర వ్యవసాయ ఉత్పాదన-1984-85తో ముగిసిన అయిదేళ్ళ కాలపు సగటు ఉత్పాదనకంటే 1.7 శాతం పెరిగింది. అంటే అంతకుముందు కాలంలో సాధించిన 1.5 శాతం పెరుగుదలకంటే కూడా ఇది ఎక్కువ.

సేద్యపునీటి సౌకర్యాల అభివృద్ధివల్లా, ఎరువులూ మొదలైన ఉపకరణాల సరఫరా మెరుగు పర్చటంవల్లా, బియ్యం ఉత్పాదన గణనీయంగా పెరగటం వ్యవసాయరంగంలో ఈ ప్రగతికి ప్రధాన కారణం.

వరుసగా మూడేళ్ళనుంచీ నైరుతీ రుతుపవనాలు విఫలం కావటంవల్ల ఏర్పడిన తీవ్ర అనావృష్టి కారణంగా 1986-87 సంవత్సరంలో ఖరీఫ్ పంటలు బాగా దెబ్బతిన్నాయి. దీనికితోడు మున్నెన్నడూ లేనంత ఉధృతంగా వచ్చిన గోదావరి వరదలవల్ల - గోదావరి డెల్టాలో ఎన్నో ప్రాంతాలు మునిగిపోవటమే కాకుండా పంటలకు కూడా నష్టం జరిగింది. రబీ పంటల ఉత్పాదన పైన ఈ ఏడాది మన వ్యవసాయరంగపు భవిష్యత్తు పూర్తిగా ఆధారపడివుంది.

రాష్ట్రంలో పారిశ్రామిక ఉత్పాదన 1985-86లో 16.7 శాతం పెరిగింది. 1984-85 లో ఈ పెరుగుదల 11.2 శాతం మాత్రమే. 1986-87 సంవత్సరం మొదటి ఆరు మాసాల్లో కూడా-పారిశ్రామిక ఉత్పాదక సూచి అంతకుముందు

ఏడాది ఆదే కాలంలో కంటే 2 శాతం పెరుగుదలను చూపింది. 1985-86 లో విద్యుదుత్పాదన 2 5 శాతం తగ్గింది. జల విద్యుచ్ఛక్తి ఉత్పాదన తగ్గడమే ఇందుకు ప్రధాన కారణం. అయితే థర్మల్ విద్యుత్కేంద్రాలు మాత్రం ఉత్పాదనలో కొత్త రికార్డులు నెలకొల్పాయి. 1986 ఏప్రిల్ - సెప్టెంబరు మాసాల మధ్య కాలంలో విద్యుదుత్పాదన అంతకుముందు ఏడాది అదే కాలంలో కంటే 7.8 శాతం పెరుగుదలను సాధించింది. 1987-88 సంవత్సరపు రాష్ట్ర ప్రణాళిక - ఆర్థిక ధోరణుల సర్వేకి చెందిన పత్రంలో - రాష్ట్రంలో 1985-86 ఆర్థిక ధోరణుల గురించీ 1986-87 అవకాశాలగురించీ వివరంగా చర్చించటం జరిగింది.

## వ్యవసాయం—తత్సంబంధమైన కార్యక్రమాలు

దారిద్ర్య నిర్మూలనకూ, ఉపాధి అవకాశాలు పెంచడానికీ మేము జరుపుతున్న కృషిలో వ్యవసాయానికీ తత్సంబంధమైన సేవలకూ ప్రాధాన్యం లభిస్తుంది. వరుసగా గత మూడు సంవత్సరాలుగా మన రాష్ట్రం తీవ్రమైన అనావృష్టికి గురౌతూ వచ్చిన విషయం గౌరవనీయులైన సభ్యులకు తెలుసు దీనికి తోడు ఈ ఏడాది—ప్రధాన వ్యవసాయిక ప్రాంతమైన గోదావరి జిల్లాలో—కనీ వినీ ఎరగనంత తీవ్రంగా వచ్చిన వరదలవల్ల—రైతులకు అపారమైన నష్టం కలిగింది. రైతులకు ఎదురైన తీవ్రమైన కష్ట, నష్టాలను తగ్గించటంకోసం - దెబ్బతిన్న పైర్లను కాపాడటానికీ, యుద్ధ ప్రాతిపదికపై కొత్త పంటలు వెయ్యటానికి వీలుగా — ప్రభుత్వం ఒక సమగ్ర కార్యక్రమాన్ని ప్రకటించింది. బహుశా, మన దేశ చరిత్రలో ప్రప్రథమంగా — చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా నష్టపోయిన రైతులందరికీ ఎరువులు, విత్తనాలు మొదలైన వాటిపై సబ్సిడీ ఇవ్వడం జరిగింది. నష్ట తీవ్రత దృష్ట్యా ఎరువులు, విత్తనాలు మొదలైన వాటిపై మామూలుగా ఇచ్చే 25 శాతం నుంచి 33 శాతం సబ్సిడీని 50 శాతానికి పెంచడం జరిగింది. ఆహారోత్పత్తిలో రానున్న నష్టాన్ని భర్తీ చెయ్యడానికిగాను - రెండో పంట వెయ్యటానికి కృష్ణా, గోదావరి డెల్టా అంతటికీ సాధ్యమైనంత ఎక్కువగా నీరు సరఫరా చెయ్యడం జరిగింది. మన రైతులు, వ్యవసాయ కార్మికులూ పెద్ద ఎత్తున కొత్త పంటలు వేసి, ఉత్పత్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించటానికి గట్టి కృషి చేస్తున్నారు. పాడయిన పంటభూములు బాగుచేసే కార్యక్రమాలు అమలు పర్చడానికీ, రైతులకవసరమైన ఎరువులు, విత్తనాలూ మొదలైనవి సబ్సిడీ ధరలకు సరఫరా చెయ్యటానికీ రాష్ట్రప్రభుత్వం శాయశక్తులా కృషి చేసింది. అనావృష్టిపీడిత ప్రాంతాలన్నిటిలోనూ ప్రత్యామ్నాయ పంటలు వెయ్యటానికవసరమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలు సకాలంలో ఇంత ఉధృతంగా అమలుపర్చి ఉండకపోతే - రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పాదన బాగా దెబ్బతిని ఉండేది. కేంద్ర ప్రభుత్వ పరిశీలక బృందాలు

సూచించిన దానికంటే, అనావృష్టి సహాయక కార్యక్రమాల పైన, వరద సహాయ కార్యక్రమాలపైనా, ఎక్కువగా ఖర్చు చేస్తూ వచ్చాం. దీనివల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అదనపు భారమూ అనుకోని ఒత్తిడి ఏర్పడ్డాయి.

మండల స్థాయిలో నిర్ణయాధికార వికేంద్రీకరణ జరగాలన్న ప్రభుత్వ విధానానికి అనుగుణంగా—మండల కర్షక పరిషత్తులన్న పేరుతో రైతు సంఘాలకు ప్రత్యేకంగా ఒక నూతన వ్యవస్థ నేర్పాటు చెయ్యాలని సంకల్పించాం. ఈ వ్యవస్థలో - మండల కర్షక పరిషత్తులు రైతుల అవసరాలను అంచనావేసి, తీర్చి, అదుపులో వుంచడానికి కృషి చేస్తాయి. రాష్ట్ర స్థాయిలో వివిధ రకాల సరుకుల సమాఖ్యల చేయూతతో—రాష్ట్ర కర్షక సమితి ఆధీనంలో ఈ మండల కర్షక పరిషత్తులు పని చేస్తాయి. ఈ నూతన విధానం వల్ల — రైతులకు కొత్త తోడ్పాటు లభించగలదనీ, నిరంతరమూ జరిగే దోపిడీ నుండి వారికి రక్షణ లభించగలదనీ ఆశిస్తున్నాను. ఈ విధంగా — మనము పదే పదే పల్లించే 'దేశానికి రైతు వెన్నెముక' అన్న సూక్తి సార్థకం కాగలదనికూడ ఆశిస్తున్నాను.

1987–88 వార్షిక ప్రణాళికలో వ్యవసాయ రంగానికి, తత్సంబంధమైన సేవలకుగాను 66 కోట్ల 37 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. 1986–87 బడ్జెట్‌లో కేటాయించిన దానికంటే ఇది దాదాపు 18 శాతం ఎక్కువ. వ్యవసాయం పైనా, తత్సంబంధమైన కార్యకలాపాల పైనా ఆధారపడిన మన ప్రజలకు ఆధునిక ప్రగతి ఫలితాలు లభింపజెయ్యడానికి మేము కృషి చేస్తున్నాం. మన రాష్ట్రంలో సేద్యయోగ్యమైన భూమిలో దాదాపు 70 శాతం మెట్టసాగు కిందనే వుంది. ఈ భూములు చాలా మటుకు చిన్న, సన్నకారు రైతులకు చెందినవి. వారి భూములు మరింత పాడుకాకుండా కాపాడటం, ఉత్పాదన పెంచటం - ముందుగా చెయ్యవలసిన పనులు. మెట్టసాగు నూతన విధానాలను అమలు పర్చడానికి ప్రతి మండలంలోనూ ఒకటి రెండు గ్రామాలను ఎంపిక చెయ్యటం జరిగింది. అలాగే—నూనెగింజలు; పప్పుధాన్యాల ఉత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్య మివ్వటం జరిగింది. వ్యవసాయం; తత్సంబంధ కార్యక్రమాల్లో - షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులకు చెందిన రైతులూ, ఇతర చిన్న, సన్నకారు రైతులకుగల అవకాశాలు పెంచి ఉత్పాదన పెరిగేటట్టు చూడ్డం మరో ప్రధాన కర్తవ్యం.

మన గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో అసమానతలూ ఎంతో దోపిడీ వుందన్న సత్యాన్ని విస్మరించటం ప్రభుత్వ ఉద్దేశం కాదు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న శ్రామిక వర్గం ప్రధాన ఉత్పాదక శక్తిగా తయారు కావాలంటే—సాంప్రదాయకమైన, పురాతనమైన భూయాజమాన్య వ్యవస్థనూ, సాంఘిక సంబంధాలనూ సమూలంగా మార్చవలసిన అవసరముంది. వ్యవసాయ కార్మికుల జీవన స్థితిగతులు ఎంత దుర్భరంగా వున్నాయో కూడా ప్రభుత్వానికి తెలుసు. వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం 1987 జనవరిలో వ్యవసాయ రంగంలో కనీస వేతనాలు పెంచడం జరిగింది. వ్యవసాయ కార్మిక కుటుంబాలన్నిటికీ జీవనోపాధికి

సరిపడే కనీస వేతనాలు లభించే విధంగా—ఈ వేతనాలనూ, వీటిని అమలు పర్చే యంత్రాంగాన్ని, 1987–88 సంవత్సరంలో మరోమారు సమీక్షించడం జరుగుతుంది. తాజా వివరాలన్నీ కలిగివున్న పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు త్వరగా పంచడానికవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. పాతకాలంనాటి, భూకమత విధానాన్ని మార్చే కృషిలో—కౌలుదార్లకు రక్షణ కల్పించడానికీ, భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని ఉధృతంగా అమలు పర్చడానికీ కూడా ప్రాధాన్యమిస్తున్నాం.

22 గ్రామాల్లోవున్న—సముద్రంలో చేపలుపట్టే 8 వేల మంది సమగ్రాభివృద్ధికి—1986-87 సంవత్సరంలో ఒక పథకాన్ని చేపట్టడం జరిగింది. ఈ పథకం కింద సముద్రంలోకి వెళ్ళటం మొదలు పెట్టి చేపలు అమ్ముకోవటం వరకూ అన్ని దశల్లోనూ వారికి సహాయం లభిస్తుంది. 1987–88లో మరో 10 వేల కుటుంబాలకు ఈ సముద్రాభివృద్ధి పథకాన్ని వర్తింప చెయ్యాలని సంకల్పించాం. బెస్త సోదరులు ఈ అవకాశాన్ని విజయవంతంగా వినియోగించుకోగలిగితే — రాగల కొద్ది సంవత్సరాలలో మిగతా 71 వేల సముద్రజాలరి కుటుంబాలన్నిటికీ ఈ పథకం వర్తింప చెయ్యడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. అదే విధంగా—రాష్ట్రంలోని సన్నకారు పశువుల, గొర్రెల కాపర్ల సహాయం కోసం కూడా. 1987-88 సంవత్సరంలో ఒక సమగ్ర పథకాన్ని అమలు పర్చాలని సంకల్పించాం. వీరికవసరమైన ప్రాథమిక సదుపాయాలూ, విస్తరణ సహాయమూ లోగడ కంటే అధికం చెయ్యడం జరుగుతోంది.

## సేద్యపు నీరు

ఇంతకు ముందు ప్రస్తావించిన విధంగా—అభివృద్ధికి అత్యంత ప్రధానమైన మూడు రంగాల్లోను సేద్యపు నీటిరంగం ఒకటి. రాష్ట్రంలో వున్న సేద్యపు నీటి వనర్లను పూర్తిగా అభివృద్ధి పర్చాలన్నది మా ప్రధానలక్ష్యాల్లో ఒకటి. రాష్ట్రంలో కాలువలూ, నదులూ మొదలైన వనర్ల ద్వారా 87 లక్షల 80 వేల ఎకరాలకు సేద్యపు నీరు లభించవలసి వుండగా, ఇందులో సుమారు 57 శాతం వనర్లను మాత్రమే ఇప్పటి వరకూ అభివృద్ధి పర్చడం జరిగింది. దేశానికి ఎంతో విలువైన ఈ వనర్లను వినియోగంలోకి తేవటంలో కేంద్రం నుండిగాని, కేంద్ర రంగ సంస్థల నుంచిగాని ఎలాంటి సహాయమూ లభించదు. తీవ్రంగా వున్న అనావృష్టి పరిస్థితులు; మంచినీటి సమస్య; సేద్యపునీటిని వినియోగించుకోటానికి సిద్ధంగా వుండి అందుకోసం ఎదురుచూస్తున్న రైతులు—ఈ కారణాలన్నిటవల్లా రాష్ట్రంలో సేద్యపు నీటి రంగాన్ని సత్వరంగా అభివృద్ధి పర్చవలసిన ఆవశ్యకత ఏర్పడింది. అందువల్ల — 1987-88 బడ్జెట్ లో — ఇప్పుడు నిర్మాణంలో వున్న ప్రాజెక్టులకూ, ఎంతోకాలంగా చేపట్టలేకపోయిన కొత్త ప్రాజెక్టులకూ కూడా కేటాయింపులు బాగా పెంచాలని సంకల్పించాం. ఏడవ పంచవర్ష ప్రణాళికాంతానికి, చిన్న, మధ్యతరహా సేద్యపు నీటి పథకాలూ, పెద్ద పథకాలూ

కూడా సాధ్యమైనన్ని ఎక్కువ పూర్తి చెయ్యడానికి అన్ని విధాలా కృషి జరుగుతుంది. ఇప్పటికే అందుబాటులోవున్న వనర్ల వినియోగానికి కూడా ప్రాధాన్యమివ్వటం జరుగుతోంది. 1986-87 బడ్జెట్ లో సేద్యపునీటి రంగానికి 331 కోట్ల 64 లక్షల రూపాయలు కేటాయించగా, 1987-88 బడ్జెట్ లో ఇంతకంటే దాదాపు 55 శాతం ఎక్కువగా-అంటే 512 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. 1986-87 బడ్జెట్ లో సేద్యపు నీటి రంగానికి కేటాయింపు 1985-86 కంటే 27 కోట్ల 31 లక్షల రూపాయలు పెరగ్గా, 1987-88లో గత సంవత్సరం కంటే 181 కోట్ల రూపాయలు పెరుగుతోంది. గత రెండు దశాబ్దాలకుపైగా ఈ రంగంలో కేటాయింపులు ఇంతగా మరెన్నడూ పెరగలేదు. 1985-86 బడ్జెట్ లో 1984-85 కంటే 38 కోట్ల రూపాయలూ, 1983-84 లో 1982-83 కంటే 64 కోట్ల 50 లక్షల రూపాయలూ, 1977-78 లో 1976-77 కంటే 57 కోట్ల రూపాయలూ ఈ రంగానికి కేటాయింపులు పెరిగాయి. మన రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలకుగల వేర్వేరు అవసరాలను దృష్టిలో వుంచుకుని వివిధ చిన్న, మధ్యతరహా పెద్ద సేద్యపునీటి పథకాలను త్వరగా పూర్తిచేసి, రైతులకు సత్వరఫలితాలంద జేసే కృషికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. వీటిలో అనావృష్టి పీడిత ప్రాంతాల్లోని పథకాలకూ, తక్కువకాలంలో పూర్తి కాగల పథకాలకూ మరింత ప్రాధాన్యం లభిస్తుంది.

చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనం కోసం త్వరగానూ పూర్తిగానూ భూగర్భ జలాలను వినియోగంలోకి తేవాలన్న అంతిమ లక్ష్యంతో - ఆర్థిక ప్రగతికి దోహదం చెయ్యగల భూగర్భ జలవనర్ల అభివృద్ధిని సత్వరం చెయ్యటం జరుగుతోంది. రాష్ట్రంలో అందుబాటులో వున్న భూగర్భ జలవనర్లలో ఇప్పటి వరకూ 18.2 శాతం వనర్లను మాత్రమే వినియోగంలోకి తెచ్చినట్లు అంచనా. ఈ ముందు భూగర్భ జలవనర్లన్నిటినీ వినియోగంలోకి తేవాలన్న ఉద్దేశ్యంతో 1987-88 లో ఈ కార్యక్రమానికు నాంది పలకాలని ప్రభుత్వం సంకల్పించింది.

## విద్యుచ్ఛక్తి

అభివృద్ధికత్యంత ప్రధానమైన మూడు రంగాల్లో విద్యుచ్ఛక్తి రంగం ఒకటన్న విషయం నేనింతకు ముందు ప్రస్తావించాను. మనరాష్ట్రంలో వ్యవసాయానికీ పరిశ్రమలకూ కూడా విద్యుచ్ఛక్తి ప్రాథమిక అవసరము. 1986-87 లో విద్యుచ్ఛక్తి రంగానికి 180 కోట్ల 25 లక్షల రూపాయలు కేటాయించగా, 1987 - 88 బడ్జెట్ లో అంతకంటే 47.2 శాతం; లేదా 85 కోట్ల రూపాయలు ఎక్కువ అంటే 265 కోట్ల 85 లక్షలు రూపాయలు కేటాయించాలని ప్రతిపాదిస్తున్నాం. దాదాపు గత 25 సంవత్సరాల కాలంలో ఈ రంగపు కేటాయింపు ఇంతగా ఎన్నడు పెరగలేదు. 1977-78లో 1976-77 కంటే 55 కోట్ల రూపాయలూ, 1984-85లో 1983-84 కంటె 52 కోట్ల రూపాయలూ ఈ రంగపు కేటాయింపులు పెరిగాయి. ఈ రంగంలో లోగడ చేపట్టిన పథకాలు త్వరగా పూర్తిచేసే కృషి జరుగుతోంది. విజయవాడ థర్మల్ కేంద్రం రెండవ దశ, ముద్దనూరు థర్మల్ కేంద్ర నిర్మాణం త్వరగా

ప్రారంభించడం మొదలైన పనులకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది. విద్యుత్ప్రసారం; పంపిణీలను మెరుగు పర్చడం; గ్రామీణ విద్యుదీకరణవంటి కార్యక్రమాలను మరింత సత్వరం చెయ్యటం జరుగుతుంది.

## పరిశ్రమలు—వాణిజ్యం

రాష్ట్రంలో సమృద్ధమైన వనరులున్నందువల్లా, పెట్టుబడులకు అనుకూల పరిస్థితులున్నందువల్లా, సత్వర పారిశ్రామికాభివృద్ధికి మంచి అవకాశం వుంది. 1986–87లో, భారీ, మధ్యతరహా పారిశ్రామిక రంగాల్లో – మొత్తం వెయ్యి 46 కోట్ల రూపాయల పెట్టుబడిగల పరిశ్రమల స్థాపనకు అనుమతి పత్రాలూ, D. G. T. D./S. I. A. ఆమోదాలూ లభించాయి. ఈ పరిశ్రమల్లో 11 వేల 6 వందల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇదే విధంగా 3 వందల కోట్ల రూపాయల పెట్టుబడి; 8 వేల మందికి ఉపాధి అవకాశాలూగల 30 పరిశ్రమల స్థాపనకు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లైసెన్సులు లభించాయి.

చిన్న పరిశ్రమల రంగంలో–పరిశ్రమల స్థాపనకుగల మౌలిక అవకాశాలు పెరగటమే కాకుండా, ఇంతకు ముందు ఈ రంగంలో లేనివారు ముందుకు రావటానికి గల అవకాశాలు కూడా బాగా పెరిగాయి. ప్రభుత్వం ఈ ఏడాది—5 హార్స్ పవర్స్ కంటే తక్కువ శక్తిని వినియోగించుకుంటూ, ఐదుగురి కంటే తక్కువ మందికి ఉపాధి కల్పించే 76 రకాల పరిశ్రమలకు అన్ని రకాల క్లియరెన్సులూ; పర్మిట్లూ; ఆమోదాలూ యిచ్చింది. ఇతర రకాలకు చెందిన చిన్న పరిశ్రమలు; అతి చిన్న పరిశ్రమలన్నిటికీ దరఖాస్తు పెట్టుకున్న నెల రోజుల్లోగా పర్మిట్లు, క్లియరెన్సులూ, ఆమోదాలు ఇవ్వాలని నిర్దేశించడం జరిగింది. ఇలా ఇవ్వని పక్షంలో ఇవి లభించినట్టుగానే పరిగణించవచ్చు. ఇలాంటి పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు కల్పించటంలోనూ, విద్యుచ్ఛక్తి సరఫరాలోనూ అధిక ప్రాధాన్యం లభిస్తోంది.

స్వయం ఉపాధివల్ల –ఉద్యోగాన్వేషణలో వున్న వ్యక్తే ఉద్యోగం ఇవ్వగల వ్యక్తిగా మారుతాడు. జిల్లా పరిశ్రమల కేంద్రాలు; ప్రత్యేక ఉపాధి పథకం; జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు; షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుకబడిన తరగతులు; మహిళలు; అల్పసంఖ్యాక వర్గాల సహాయ సంస్థల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు విస్తృతమైన సహాయ సహకారాలు లభిస్తున్నాయి. స్వయం ఉపాధినీ, గ్రామీణ పారిశ్రామికీకరణాన్నీ ప్రోత్సాహించడానికీ, విస్తృతపర్చడానికీగాను–ఈ సంస్థల శిక్షణా సౌకర్యాలూ, మార్జిన్ మనీ పెట్టుబడులూ బాగా పెంచడం జరుగుతోంది.

ఆధునిక పరిశ్రమల అభివృద్ధికి మన రాష్ట్రంలో మంచి అవకాశాలున్నాయి. పారిశ్రామిక పెట్టుబడులను మరింతగా ప్రోత్సహించడానికి గాను—ఆర్థిక రాయితీలు; మౌలిక సదుపాయాల కల్పన; ముఖ్యంగా భూమి; నీరు; విద్యుత్తు మొదలైనవి సమకూర్చడం, ఈ కార్యకలాపాలన్నిటినీ మెరుగుపర్చడం జరుగుతోంది.

కుటీర పరిశ్రమలు; గ్రామీణ వృత్తి పనివారి అభ్యుదయంపట్ల ప్రభుత్వ దీక్షకు సూచనగా— 1987-88లో, గ్రామీణ పరిశ్రమలు; చిన్న పరిశ్రమలకు ప్రత్యేకంగా 8 కోట్ల 58 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. ఆధునీకరణ; నిపుణులైన వృత్తి పనివారికి ఆర్థిక స్వాతంత్ర్యం లభించి స్వయంశక్తిపై నిలబడే విధంగా స్వయం ఉపాధి కల్పనా కార్యక్రమాలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోంది. 'మార్జిన్ మనీ' సమకూర్చే జిల్లా పరిశ్రమల కేంద్రాలు; ప్రత్యేక ఉపాధి పథకాలు; జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు; రాష్ట్ర స్థాయి సంస్థలకు పెట్టుబడులు తగినంతగా పెంచాలని కూడా సంకల్పించాం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చేనేత పరిశ్రమలకున్న సాంఘిక - ఆర్థిక ప్రాధాన్యం దృష్ట్యా 1987-88లో, చేనేత రంగానికి పెట్టుబడులు పెంచుతున్నాం. ప్రాథమిక సంఘాలు; కేంద్ర సంఘాలకు పరపతి సౌకర్యాలు గణనీయంగా పెరిగేట్టు చూడటంతోపాటు, బలహీన వర్గాల వారికి జనతా వస్త్రాల సరఫరా పథకాన్ని 1987-88లో, నాణ్యతా పరంగానూ, విస్తృతిలోనూ కూడా మెరుగు పర్చాలని సంకల్పించాం.

మన రైతుల్లో అనేక మందికి—ముఖ్యంగా అనావృష్టి పీడిత ప్రాంతాల్లో వున్న వారికి ఉపాధికల్పించటంలోనూ, వారిరాబడి పెంచడంలోనూ ప్రధానపాత్ర వహించిన పట్టు పరిశ్రమను మరింత ఉధృతంగా అభివృద్ధి పర్చడం జరుగుతోంది షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు జాతులవారు పట్టు పరిశ్రమ ద్వారా దారిద్ర్యరేఖ పైకి రావడానికి వీలుగా-ప్రత్యేక పథకాలు చేపట్టడం జరుగుతోంది. రాష్ట్రంలో-ఎలక్ట్రానిక్స్; ప్లాస్టిక్ పరిశ్రమలు; మందుల తయారీ పరిశ్రమలు; పరికరాలు; రంగుల తయారీ పరిశ్రమలు; ఇంజనీరింగ్ పరిశ్రమలు; వ్యవసాయాధార పరిశ్రమలూ కూడా పెంపొందడానికి మంచి అవకాశాలున్నాయి. ముఖ్యంగా చిన్న పరిశ్రమలూ, అతి చిన్న పరిశ్రమలూ నెలకొల్పే వారికవసరమైన సాంకేతిక సహాయం సమకూర్చేందుకుగాను—కేంద్ర ప్రభుత్వ సహాయంతో—హైదరాబాదులో ప్లాస్టిక్; ఇంజనీరింగ్; పరికరాల తయారీ పరిశ్రమలకు చెందిన ఒక కేంద్ర సంస్థను నెలకొల్పటం జరుగుతోంది.

ఆంధ్ర ప్రదేశ్ అల్పసంఖ్యాక వర్గాల కమీషన్ సూచనపై—అల్పసంఖ్యాక వర్గాల సాంఘిక, ఆర్థిక పరిస్థితుల గురించీ, వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన కార్యక్రమాల గురించీ పరిశీలన జరపడానికిగాను-1987-88 బడ్జెట్‌లో కేటాయింపు జరిగింది. అల్పసంఖ్యాక వర్గాలవారు ముఖ్యంగా వారిలో బలహీనవర్గాల ఆర్థికాభివృద్ధికి ఆంధ్ర ప్రదేశ్ అల్పసంఖ్యాక వర్గాల సహాయ సంస్థ ముమ్మరంగా చేసే కృషికి ఈ ఏర్పాటు పటిష్ఠమైన పునాది కాగలదని భావిస్తున్నాం.

## సాంఘిక సంక్షేమం

షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి, వారి సత్వర సాంఘిక-ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య మిస్తూనే వుంటుంది. ప్రారంభంలో నేను ప్రస్తావించిన విధంగా—మూడు

అత్యంత ప్రాధాన్య రంగాల్లోనూ సాంఘిక సంక్షేమం కూడా చోటు చేసుకుంది. 1987-88 సంవత్సరంలో సాంఘిక సంక్షేమం-అంటే షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కేటాయింపు గణనీయంగా 128 కోట్ల 65 లక్షల రూపాయలకు పెంచుతున్నాం. 1986-87 బడ్జెటు కేటాయింపు కంటే ఇది 52 కోట్ల రూపాయలు-లేదా 68 శాతం ఎక్కువ. 1986-87 బడ్జెట్‌లో ఈ రంగం కేటాయింపు 1985-86 కంటే 11 కోట్ల 52 లక్షల రూపాయలు మాత్రం పెరిగింది. దాదాపు గత పావు దశాబ్ద కాలంలో ఈ బడ్జెట్‌లో పెరిగినంతగా ఈ రంగం కేటాయింపు ఎన్నడూ పెరగలేదు. 1983-84లో 1982-83 కంటే 24 కోట్ల రూపాయలూ, 1982-83లో 1981-82 కంటే 15 కోట్ల 58 లక్షల రూపాయలు ఈ రంగం కేటాయింపులు పెరిగాయి. ఈ బడ్జెటులో – వికలాంగుల సంక్షేమం; సాంఘిక భద్రత; బలహీన వర్గాల గృహ నిర్మాణం మొదలైన వాటికికూడా తగు కేటాయింపులు జరిగాయి. రాష్ట్ర జనాభాలో షెడ్యూల్డు కులాల వారి సంఖ్య సుమారు 15 శాతమే అయినప్పటికీ, నిరుపేద వర్గాల్లో వారి సంఖ్యానిష్పత్తి ఇంకా చాలా ఎక్కువగా వుండటమే కాక, ఆర్థికంగా, విద్యాపరంగా వెనకబడి ఉండటంతో పాటు సాంఘికంగా కూడా వారెన్నో ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వము వారి ప్రగతితో పాటు సాంఘికన్యాయం కూడా చేకూర్చే లక్ష్యంతో-షెడ్యూల్డుకులాల ప్రత్యేక ప్రణాళిక అమలుకు అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. 1986-87 తో పోల్చి నట్టయితే 1987-88 లో ఈ ప్రత్యేక ప్రణాళిక పరిమాణం బాగా పెరుగుతోంది. బలహీన వర్గాలకు సాధ్యమైనంత ఎక్కువ ప్రయోజనాలు సమకూర్చే విధంగా ప్రణాళికా కార్యక్రమాలను రూపొందించవలసిందని సచివాలయంలోని అన్ని శాఖలనూ కోరటం జరిగింది.

వివిధ జిల్లాలలో షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుకబడిన తరగతులవారికి చెందిన భూముల్లో-ఉమ్మడి సేద్యపు నీటి బావుల త్రవ్వకానికి కూడా ఒక బృహత్కార్య కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మరింతఉధృతంగా కొనసాగిస్తాం. జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమము; గ్రామీణ భూమిలేని పేదల ఉపాధి హామీ కార్యక్రమంవంటి వివిధ ఉపాధి కార్యక్రమాల నిధులను ఇందుకోసం వినియోగించటం జరుగుతోంది. దేవతలకు అంకితం చెయ్యటమన్న పేరుతో బాలికలను సాంఘిక దోపిడీకి గురిచేసే దురాచారాన్ని అంతంచేసే ఉద్దేశ్యంతో- ఆంధ్రప్రదేశ్ దేవదాసీల (అంకిత నిషేధం) బిల్లును శాసనసభ గతసమావేశాలలో ప్రవేశపెట్టిన సంగతి గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. రాష్ట్రంలో–తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో ఇలాంటివి 16 వేల కుటుంబాలకుపైగా వున్నట్టు రాష్ట్రవ్యాప్తంగా జరిపిన ఒక సర్వేలో తేలింది. ఈ దురాచారాన్ని అరికట్టే చట్టాన్ని ఖచ్చితంగా అమలుపర్చడమే కాకుండా, ఈ జోగినులు; బసవీ మహిళల పునరావాసానికి సమగ్రమైన సాంఘిక, ఆర్థిక కార్యక్రమాన్ని చేపట్టాలని కూడా సంకల్పించడం జరిగింది. ఇందుకోసము

ప్రస్తుతం అమలులో వున్న పథకాలను వినియోగించుకోవటమే కాకుండా, నేరుగా ఈ ప్రయోజనాన్ని సాధించడం కోసం 1987-88 లో ప్రత్యేకంగా 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాము.

షెడ్యూల్డు కులాల వారికోసం ఉద్దేశించిన వివిధ విద్యా కార్యక్రమాలు; ముఖ్యంగా బాలికల హాస్టళ్ల నిర్మాణం వంటి వాటిని మరింత సత్వరంగా కొనసాగించటం జరుగుతుంది.

60 సంవత్సరాల వయసు దాటిన, భూమిలేని వ్యవసాయ కార్మికులకు పింఛనులు ఇచ్చే పథకాన్ని 1984 నవంబరులో ప్రవేశపెట్టడం జరిగింది. ప్రస్తుతం 5 లక్షల 67 వేల మంది వ్యవసాయ కార్మికులకు ఈ పథకము వల్ల ప్రయోజనము లభిస్తోంది. ఈ పథకంతోపాటు– సుమారు 2 లక్షల 21 వేల మందికి లాభము కలిగించే వృద్ధాప్య పింఛను పథకం; 54 వేల 5 వందల మందికి ప్రయోజనము కలిగిస్తున్న వితంతువుల పింఛను పథకమూ, ఇలాంటి వర్గాల సాంఘిక భద్రత కోసం అమలుజరుగుతున్న కొన్ని కార్యక్రమాలు. ఈ పథకాలను మరింత మెరుగుపర్చే ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

సాంఘిక అశక్తతలనూ, వివక్షతలనూ అంతంచేసి, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారిపై జరిగే అత్యాచారాలను గట్టిగా అరికట్టవలసిన ఆవశ్యకత ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు.

ఇలాంటి అత్యాచారాలకు గురయినవారికి సహాయ, పునరావాసాల కోసం ఒక సమగ్ర పథకం ఇప్పటికే అమలులో వుంది. అస్పృశ్యతా దురాచారాన్ని పూర్తిగా రూపుమాపటానికీ, షెడ్యూల్డు కులాలవారిపై జరిగే నేరాలను అరికట్టడానికీగానూ– ఈ ఏడాది మరో ఆరు ప్రత్యేక న్యాయస్థానాలు మంజూరు చెయ్యటం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అమలుచేస్తున్న బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రస్తుత సంవత్సరంలో గణనీయంగా విస్తరించడం జరిగింది. ఇందుకు సంబంధించిన మామూలు కార్యక్రమాలు, గిరిజనులకూ, వెనుకబడిన తరగతులకూ ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమాలు; వరద ప్రాంతాలలో గృహ నిర్మాణ కార్యక్రమం; గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని వారి ఉపాధి హామీ కార్యక్రమం–వీటన్నిటికిందా కలిపి 1986-87 లో రికార్డుస్థాయిలో 2 లక్షల 18 వేల 480 ఇళ్ళ నిర్మాణము చేపట్టడం జరిగింది.

షెడ్యూల్డు జాతుల సంక్షేమానికి 1986-87 బడ్జెట్‌లో 16 కోట్ల 28 లక్షల రూపాయలు కేటాయించగా, 1987-88 లో ఈ కేటాయింపు 30 కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది.

గిరిజన సంక్షేమానికి సంబంధించి ఈ ఏడాది అత్యంత ప్రాధాన్యంగల అనేక నిర్ణయాలు తీసుకున్న సంగతి గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. గిరిజన ఉప ప్రణాళికా ప్రాంతాలలో ప్రాజెక్టు అధికారి– జాయింట్ కలెక్టర్ /అదనపు

జిల్లా మేజిస్ట్రేట్ / ప్రభుత్వపు ఆధీనపు ఏజెంట్‌గా వ్యవహరించే విధంగా ప్రభుత్వం నూతన పాలనా విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆదిలాబాద్, తూర్పుగోదావరి; ఖమ్మం జిల్లాల్లో - అనేక గిరిజన ప్రాంతాలను కలుపుతూ కొత్తగా మూడు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చెయ్యటం జరుగుతోంది. గిరిజన ప్రాంతాల్లో సేద్యపు నీటి పథకాలగురించి పరిశీలించి, అమలు పర్చేందుకుగాను—నాలుగు ప్రత్యేక డివిజన్లు కూడా మంజూరుచెయ్యటం జరిగింది. 1986-87; 1987-88 సంవత్సరాల్లో—పాఠశాలలు లేని గిరిజన ప్రాంతాల్లో 2 వేల 90 ప్రాథమిక పాఠశాలలు తెరచి, స్థానిక గిరిజనులనే వీటిలో ఉపాధ్యాయులుగా నియమించటం జరుగుతోంది. మూడేళ్ళ కాలంలో—కుగ్రామాలతో సహా అన్ని గిరిజన గ్రామాలకూ విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యాలని సంకల్పించాం. గిరిజన సహకార సంస్థ గిరిజన ప్రాంతాల్లో అదనంగా 275 D.R. డిపోలు తెరిచింది. ఆరోగ్య సౌకర్యాలు పెంచే నిమిత్తం-కొత్తగా పది సంచార వైద్య విభాగాలను ప్రారంభించటమే కాకుండా, ఇప్పుడున్న సంచార విభాగాలు బాగా పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవటం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో అమలు జరిగే మామూలు గృహ నిర్మాణ కార్యక్రమాలకు అదనంగా—అయిదు వేల సెమీ పర్మనెంట్ ఇళ్ళు మంజూరు చెయ్యటం జరిగింది. గిరిజన ప్రాంతాల సర్వే, సెటిల్మెంట్ కార్యక్రమాలు త్వరగా పూర్తి చెయ్యటానికి గాను-అయిదు ప్రత్యేక బృందాలను నియమించటం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ కూడా మన గిరిజన సోదరుల జీవన ప్రమాణాలు పెంచడంలో ఎంతగానో తోడ్పడగలవని ఆశిస్తున్నాం.

గిరిజనుల వ్యక్తిత్వ సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, గిరిజనాభ్యుదయ కార్యక్రమాలు కొనసాగించాలన్నది ప్రభుత్వ సంకల్పం. వనరులను సక్రమంగా వినియోగించుకుని సఫలం చేసుకునేందుగ్గాను—గిరిజన ఉప ప్రణాళికా నిధులన్నిటినీ సమీకరించి, అవసరాలను బట్టి, ప్రాధాన్యతలనుబట్టి, షెడ్యూల్డ్ జాతుల అభివృద్ధికి వినియోగించాలని నిర్ణయించడం జరిగింది. ఈ బడ్జెట్ నుంచి గిరిజన సంక్షేమానికి సంబంధించిన కేటాయింపులన్నింటికీ ప్రత్యేక పద్దు సమర్పించడం జరుగుతోంది. గౌరవనీయులయిన సభ్యులీ విషయాన్ని గమనించే వుంటారు.

1986-87 లో చేపట్టిన, శ్రీకారం చుట్టిన చర్యలూ, 1987-88 లో మరింత పెద్ద ఎత్తున కొనసాగించదల్చిన కార్యక్రమాలు-రాష్ట్రంలోని గిరిజనుల, గిరిజన ప్రాంతాల అభివృద్ధి చరిత్రలో చిరకాలం నిల్చిపోగలవు.

వెనుకబడిన తరగతుల సంక్షేమానికుద్దేశించిన కేటాయింపు 1986-87 లో 20 కోట్ల 98 లక్షల రూపాయలుండగా, 1987-88 లో దీన్ని 34 కోట్ల 25 లక్షల రూపాయలకు పెంచడం గౌరవనీయులయిన సభ్యులకు సంతోషకరం కాగలదు. వెనుకబడిన తరగతుల వారి ఆర్థికాభివృద్ధికి తగు ప్రాధాన్యమివ్వాలనీ సంకల్పించాం. రాళ్ళుకొట్టి జీవించే శ్రామికుల సమగ్రాభివృద్ధికోసం ఒక కార్యక్రమాన్ని రూపొందించటం జరిగింది. 1987-88 లో ఈ కార్యక్రమం అమల్లోకి వస్తుంది. కొండదగ్గర రాళ్ళు కొట్టేపనిని-ంచి, రోడ్లు, వంతెనల నిర్మాణం

వరకూ వివిధదశల్లో ఈ శ్రామికుల సంక్షేమానికవసరమైన చర్యలు ఈ కార్యక్రమాలలో రూపొందించడం జరిగింది. ఈ రంగం నుంచే కాక, పరిశ్రమలు, గనుల రంగం నుంచి కూడా ఈ కార్యక్రమానికి తోడ్పాటు లభిస్తుంది. సంప్రదాయ సిద్ధంగా గొర్రెలు, మేకలు మొదలయినవి పెంచుకోవడం ద్వారా జీవించే వారూ, సంప్రదాయ సిద్ధమైన స్వయం ఉపాధి వృత్తులనుసరించే ఇతర వెనుకబడిన తరగతుల శ్రామికుల అభ్యుదయం కోసం కూడా ఇలాంటి విధానాన్నే అనుసరించాలని సంకల్పించాం. దశల వారిగా మండల కేంద్రాలన్నింటిలోనూ వెనుకబడిన తరగతుల హాస్టళ్లు నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1986-87 లో కొత్తగా 252 వెనుకబడిన తరగతుల హాస్టళ్ళు తెరవటంతో- మొత్తం 744 మండల కేంద్రాల్లో ఈ హాస్టళ్ళుంటాయి. బెస్తవారి పిల్లలకోసం తొమ్మిదీ, చేనేత శ్రామికుల పిల్లలకోసం ఒకటీ ఆశ్రమపాఠశాలలు కూడా ప్రారంభించటం జరిగింది. 75 బాలుర హాస్టళ్లూ, 62 బాలికల హాస్టళ్ళ భవనాల నిర్మాణం కోసం 1987-88 లో 6 కోట్ల 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

సింహాచలం; నాగార్జున సాగర్; శ్రీశైలాల్లో ఒక్కొక్కటి రెండు వేల మందికి వసతి కల్పించగల మూడు రెసిడెన్షియల్ పాఠశాల-జూనియర్ కళాశాలల నెలకొల్పడం-వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఈ ఏడాది తీసుకున్న గణనీయమైన చర్యల్లో ఒకటి.

వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమం క్రింద-సుమారు 7 వేల 5 వందల మంది ప్రయోజనం కోసం 7 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించడము జరిగింది. 120 ఆధునికమైన దోభీఘాట్లు నిర్మించాలని సంకల్పించి, ఇందుకోసం 60 లక్షల రూపాయలు కేటాయించాం.

వికలాంగుల సంక్షేమం కోసం 1986-87 బడ్జెట్‌లో 2 కోట్ల రూపాయలు కేటాయించగా, 1987-88 లో ఇందుకోసం 3 కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. - జిల్లా కార్యాలయాలు నెలకొల్పడం ద్వారా-వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలు అమలు పర్చే పాలనా యంత్రాంగాన్ని దశల వారిగా పటిష్టం చెయ్యటం జరుగుతోంది. విశాఖపట్నం, అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలో - అంధులకోసం మూడు ప్రత్యేక పాఠశాలలు, చెవిటివారి కోసం - నల్గొండ, గుంటూరు జిల్లాలో మరో రెండు ప్రత్యేక పాఠశాలలూ మంజూరు చేయటం జరిగింది. రానున్న విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాలలు పని చెయ్యటం ప్రారంభించగలవని భావిస్తున్నాం.

మానసికంగా సరిగా ఎదగని పిల్లలకు స్కాలర్ షిప్పులు మంజూరు చేసే ఒక నూతన పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. శిక్షణ-ఉత్పత్తి కేంద్రాలు; కాలివర్ కేంద్రాలు; మూడు చక్రాల సైకిళ్ళు తయారు చేసే విభాగాలస్థాపన; వినికిడి సాధనాల సరఫరా మొదలైన వాటిలో ఆంధ్రప్రదేశ్

వికలాంగుల సహకార సంస్థ ఈ ఏడాది తన కార్యకలాపాలను మరింత విస్తరించింది, రాష్ట్రంలో ప్రప్రథమంగా నెలకొల్పిన బ్రెయిలీ ప్రెస్ పని చెయ్యటం ప్రారంభించింది.

షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనుక బడిన తరగతుల రిజర్వేషను సత్వరంగా అమలు పర్చడానికి, ఉద్యోగాల్లో వారి సంఖ్యను పెంచడం ద్వారా, ఈ రంగంలో వారి వెనుకబడిన తనాన్ని సాధ్యమైనంత త్వరగా తొలగించడానికి 1987-88లో గట్టి కృషి జరుగుతుంది.

## మహిళా, శిశు సంక్షేమం

సాంఘికాచారాల, సంప్రదాయాల కఠినపు కట్టుబాట్ల నుంచి మహిళలకు విముక్తి కలిగించి, వారికి ఆర్థిక స్వాతంత్ర్యమూ సాంఘిక సమానత్వమూ కల్పించి, వారి సమగ్రాభివృద్ధికి దోహదం చేసే విధంగా-మహిళా సంక్షేమ కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. 1986 సంవత్సరపు హిందూ వారసత్వ (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు 1986-87లో చట్టం కావటంతో, ఆంధ్ర ప్రదేశ్-మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన మొట్టమొదటి రాష్ట్రం కావటం మనకు గర్వకారణం. అబలలను సబలలుగా తీర్చిదిద్దడంకోసం ఆంధ్ర ప్రదేశ్ జరుపుతున్న సంఘటిత కృషిలో ఈ చర్య ఒక భాగం.

మహిళల అభ్యుదయానికుద్దేశించిన కార్యక్రమం ప్రధానంగా నాలుగు విధాలుగా సాగుతుంది. ఇవి విద్య; నివారణ; పునరావాస; ప్రవర్ధక కార్యక్రమాలు. వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలు; ఉద్యోగాలు చేసే మహిళల హాస్టళ్ళు; సేవా సదనాలు; I.C. ప్రాజెక్టుల ద్వారానూ, ఆంధ్ర ప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక సం. ద్వారానూ ఈ కార్యక్రమాలు అమలు జరుగుతాయి. ఇదే విధంగా-పోషకాహార, వ్యాధి నిరోధక ఔషధ; ఆరోగ్య కార్యక్రమాల ద్వారానూ, సంచార శిశు సంరక్షణా కేంద్రాలూ, శిశు సదనాలు, సర్టిఫైడ్ పాఠశాలలూ మొదలైనవాటి ద్వారానూ-బాలల సంరక్షణకూ సంక్షేమానికీ అవసరమైన పథకాలు అమలు జరుగుతున్నాయి.

మహిళల, బాలల అభ్యుదయానికి ఒకే చోట సమగ్ర సేవలు లభింపజేసే వుద్దేశ్యంతో-'తెలుగు బాల మహిళా ప్రగతి ప్రాంగణాలు, అన్న పేరుతో ప్రభుత్వం ఒక వినూత్న, బహుళ ప్రయోజనాత్మక కార్యక్రమాన్ని చేపట్టి, దశల వారీగా జిల్లా కేంద్రాలన్నిటిలోనూ ఈ ప్రాంగణాలు నెల కొల్పాలని నిర్ణయించింది. సమాన వేతన చట్టం; బాల కార్మిక చట్టం, బాల నేరస్థుల న్యాయ చట్టం మొదలైన చట్టాలను పటిష్టంగా అమలు పర్చడానికి కూడా ప్రభుత్వం కట్టుబడివుంది.

ఉద్యోగాలలో 30 శాతం మహిళలకు ప్రత్యేకించాలన్న ఉత్తర్వులకు దరిమిలా—మహిళలు పురుషులతో సమానంగానూ లేదా వారికంటే మెరుగ్గానూ పని చెయ్యటానికి వీలున్న ప్రభుత్వ ఉద్యోగాలను నిర్దిష్టం చెయ్యటం మహిళల ప్రగతి కోసం 1986–87లో ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్యలలో మరొకటి. ఇంతకు ముందు ప్రస్తావించిన విధంగా—జోగినులను గుర్తించి, వారికి సహాయమందించి, పునరావాసం కల్పించే కార్యక్రమం కూడా మహిళల ప్రగతికి కొత్తగా చేపట్టిన మరో ముఖ్య కార్యక్రమం.

మహిళల అభ్యుదయం కోసమూ, సంక్షేమం కోసమూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలూ కార్యకలాపాలూ ఎంతగానో పెరిగినప్పటికీ, రాష్ట్ర సచివాలయంలో మహిళా సంక్షేమ శాఖ ఎక్కడుందా అని ఎవరైనా వెదకవలసి రావటం విచిత్రం. అందువల్ల-సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమానికి ప్రత్యేకంగా ఒక శాఖ నేర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. ఈ శాఖ కేవలం విధానాలు రూపొందించటమే గాక—మహిళలు, బాలల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, పథకాలన్నిటినీ సమన్వయ పరుస్తూ, వాటి అమలును పరిశీలిస్తూ, సమీక్షిస్తూ వుంటుంది.

## పంచాయతీరాజ్—గ్రామీణాభివృద్ధి

1986 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ మండల ప్రజాపరిషత్తులు; జిల్లా ప్రజా పరిషత్తులు; జిల్లా ప్రణాళిక-అభివృద్ధి మండలుల చట్టాన్ని ప్రవేశ పెట్టడం; ఈ చట్టాన్ని అమలుపర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలూ మన రాష్ట్ర ప్రజాస్వామికాభివృద్ధికి చెందిన చారిత్రాత్మక చర్యలుగా నిలిచిపోతాయి. రెవెన్యూ పాలనను ఇదివరకే వికేంద్రీకరించి, మండల స్థాయికి చేర్చటం జరిగింది. ఇప్పుడు అభివృద్ధి, పాలనా వ్యవస్థ యావత్తు ప్రజలకు చేరువ కావటమే కాకుండా ఈ కార్యకలాపాలలో ప్రజలు మరింతగా పాల్గొనే అవకాశం ఏర్పడింది. ప్రభుత్వ కార్యక్రమాలూ, సంస్థలూ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సన్నిహితం చేసి వారు మరింతగా వీటిలో పాల్గొనేటట్లు చేసేందుకు చేపట్టిన అపూర్వ ఉద్యమం ఇది. ఈ చారిత్రక పరిణామాలను సమీకరించి, జిల్లా, మండల స్థాయిలో అభివృద్ధి పాలనను సమీకృతం చేసి ప్రజలకు మరింత సత్ఫలితాలు సత్వరంగా అందజెయ్యాలన్నది ప్రభుత్వ దృఢ సంకల్పం.

సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం (IRDP); అనావృష్టి పీడిత ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం - (DPAP); భూమిలేని గ్రామీణ ప్రజల ఉపాధి కార్యక్రమం (RLEGP) వంటివి - రాష్ట్రంలో దారిద్ర్య నిర్మూలనకు ఉద్దేశించిన ప్రాథమిక ప్రణాళికలు. 1987–88లో ఈ రంగానికి పెట్టుబడి 17.8 శాతం అంటే 109 కోట్ల రూపాయలకు పెంచుతున్నాం. నీటి సమస్య వున్న గ్రామాలన్నిటికీ 1988–89 నాటికి మంచినీటి వసతి కల్పించడానికి

ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ లక్ష్య సాధనకోసం ఈ వార్షిక ప్రణాళికలో గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమాలకు గాను 30 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. 1986-87లో కేటాయించిన 17 కోట్ల రూపాయల కన్నా ఇది 13 కోట్ల రూపాయలు ఎక్కువ. సత్వర గ్రామీణ నీటి సరఫరా పథకాలకు గాను 1986-87లో కేటాయించినట్టుగా - 1987-88 సంవత్సరానికి కూడా 17 కోట్ల 60 లక్షల రూపాయల అదనపు నిధులు సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

## పట్టణాభివృద్ధి

రాష్ట్రంలో పట్టణాలు పెరుగుతున్న దృష్ట్యానూ, రాష్ట్ర ఉత్పాదనలో ద్వితీయ, తృతీయ శ్రేణిరంగాల వాటా గణనీయంగావున్న దృష్ట్యానూ 1987-88లో పట్టణాభివృద్ధి కృషిని మరింత పెంచడం జరుగుతోంది. 1986-87 బడ్జెట్‌లో కంటే, 1987-88లో ఈ రంగపు పెట్టుబడిని 16 శాతం పెంచుతున్నాం.

40 పట్టణాల్లో మంచినీటి సరఫరానూ పారిశుధ్యాన్నీ మెరుగుపర్చడానికి సమగ్రమైన చర్యలు తీసుకుని, మూడేళ్లలో ఈ పనులు పూర్తిచెయ్యటం జరుగుతుంది. ఇంతేకాకుండా నీటి సరఫరా కార్యక్రమాల కోసం 450 కోట్ల రూపాయల మేరకు ప్రపంచబ్యాంకు సహాయాన్ని అర్థిస్తూ ఒక పథకాన్ని రూపొందించి, కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. 30 ప్రధాన పట్టణాల్లో జాతీయ ప్రమాణాల కనుగుణంగా నీరు సరఫరా చెయ్యటానికి, మురుగునీటి పారుదల, రోడ్ల విస్తరణ, ట్రాఫిక్‌ను మెరుగు పర్చడానికి ఈ పథకం వీలు కలిగిస్తుంది.

హైదరాబాద్-సికిందరాబాద్ జంటనగరాలకు నీటి సరఫరా మెరుగు పర్చేందుకుగాను-మంజీరా నీటిసరఫరా పథకపు మూడవ దశకు మంజూరు చెయ్యటం జరిగింది. 1988 మే నాటికల్లా నీరు లభించే విధంగా హైదరాబాద్ నగరానికి అదనంగా ఆరుకోట్ల గ్యాలన్ల నీరు సరఫరా చెయ్యగల ఈ పథకాన్ని శీఘ్రతరం చెయ్యటం జరుగుతోంది. ఇంతేకాకుండా, మంజీరా నీటిసరఫరా పథకం నాలుగవ దశకూ, హైదరాబాద్ నగరానికి సమగ్రమైన మురుగునీటి పారుదల కార్యక్రమానికి సంబంధించి—మొత్తం సుమారు 250 కోట్ల రూపాయలు ఖర్చుకాగల ఒక పథకాన్ని రూపొందించి, విదేశీ సహాయాన్ని పొందే నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ పథకం పరిశీలనలో వుంది.

ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌లోని ఏ భారతీయుడు కూడా పాకీ పనిలో వుండరాదన్న కృతనిశ్చయంతో—పాకీ పనివారి విముక్తికి ఉద్దేశించిన విముక్తి పథకాన్ని శీఘ్రతరం చెయ్యటం జరుగుతోంది. సాంఘిక, నైతిక, ఆర్థిక ప్రాముఖ్యం గల ఈ పథకం ద్వారా మన రాష్ట్రం దేశమంతటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.

## విద్య

సాంఘిక—ఆర్థిక పరివర్తనకూ, ప్రగతికీ శక్తిమంతమైన సాధనం విద్య. మన సమాజంలో సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారు తమ సాంఘిక ప్రతిపత్తినీ, ఆర్థిక పరిస్థితినీ మెరుగు పర్చుకోడానికి కూడా విద్య ఉపకరిస్తుంది.

1987-88లో, 1986-87 బడ్జెట్‌లో కంటే 26 శాతం ఎక్కువగా మొత్తం 84 కోట్ల 88 లక్షల రూపాయలు విద్యారంగానికి కేటాయించాలని సంకల్పించాం. అందరికీ ప్రాథమిక విద్య; సెకండరీ స్థాయిలో బోధనా సౌకర్యాలు మెరుగు పర్చడం-ముఖ్యంగా గణితం; విజ్ఞానశాస్త్రం : ఫిజికల్ ఎడ్యుకేషన్ మొదలైన వాటిలో బోధనా సౌకర్యాలు మెరుగు పర్చడం; వృత్తి విద్య, లేదా ప్రావీణ్యాన్ని పెంపొందించుకోడానికీ, సాంకేతిక శిక్షణకూ ఎక్కువ అవకాశాలు కల్పించడం—ఇవీ-విద్యా ప్రణాళికా ప్రాథమిక లక్ష్యాలు. సంప్రదాయ, నియత, అనియత విధానాల ద్వారానూ వయోజన విద్యా కార్యక్రమాల ద్వారానూ ఈ లక్ష్యాల సాధనకు కృషి జరుగుతుంది.

సెకండరీ స్కూలు విద్యార్థులకూ, పాఠశాల వదిలిన వారికోసమూ సాంకేతిక శిక్షణా కేంద్రాలు నెలకొల్పటం ద్వారా-వృత్తివిద్యా, సాంకేతిక శిక్షణా సౌకర్యాలు ప్రయోగాత్మకంగా పెంచాలన్నది ప్రభుత్వ సంకల్పం.

1987-88లో ప్రారంభించనున్న కొన్ని వినూత్న కార్యక్రమాలు—(ఎ) పరిమిత ప్రాంతాల్లో నూటికి నూరు మంది స్త్రీ, పురుషులకు విద్యాబోధనకు చెందిన ప్రయోగాత్మక పథకం; (బి) పరిమిత ప్రాంతాల్లో—షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు, సముద్ర జాలరులు, సంచార జాతులు, విముక్త జాతులు వీరు గ్రామీణ మహిళల యాజమాన్యానగల కుటుంబాల్లోని ఆడ పిల్లలు, ఒకరు గాని అంతకెక్కువ మందిగాని పారిశుధ్య పనిలోను, లేదా పాకీ పనిలోను వున్న కుటుంబాలల్లోని ఆడపిల్లలు అందరినీ బడిలో చేర్చి ఒకటో తరగతినుంచి ఐదో తరగతి వరకూ స్కూల్లో వుండేటట్లు చూడటానికుద్దేశించిన ప్రయోగాత్మక పథకం.

## వైద్య, ఆరోగ్య సేవలు

వైద్య, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశ్యంతో 1986-87లో, ఈ సేవలను నిర్వహణ పరంగానూ యాజమాన్య పరంగానూ కూడా మెరుగు పర్చే ప్రస్ఫుట ప్రయత్నాలు జరిగాయి. ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ స్థాపన, వైద్య సేవలను మెరుగుపర్చే నిమిత్తం వెనుకటి తాలూకా ఆస్పత్రులు, డిస్పెన్సరీల స్థాపన, విస్తరణ, నిర్వహణల కోసం ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు ఏర్పాటు ఈ రంగంలో జరిగిన గణనీయమైన పరిణామాలు. ఈ రెండు సంస్థలూ ఆస్పత్రులూ, వైద్య సంస్థల నిర్వహణను మెరుగు పర్చటమే కాకుండా, వైద్య సేవలను కూడా మెరుగు పర్చగలవని భావిస్తున్నాం.

ఈ రంగానికి చెందిన ప్రణాళిక, ప్రణాళికేతర నిధులను ఈ సంస్థలకు వినియోగించడానికి తగు చర్యలు తీసుకోవటం జరిగింది. బలహీన వర్గాలకు చికిత్సా సంబంధమైన, నివారణా సంబంధమైన వైద్యసేవలు అందించటానికి రాష్ట్ర ప్రభుత్వం తన కృషి కొనసాగిస్తూనే వుంటుంది. అయితే-కొత్తగా ఏర్పాటు చేసిన ఈ విశ్వ విద్యాలయమూ, వైద్య విధానపరిషత్తు నిర్వహణను మెరుగు పర్చడం ద్వారాను, మేలిరకపు సేవా సౌకర్యాలను సమకూర్చడం ద్వారానూ ఈ రంగంలో- అదనపు వనర్లను కల్పించగలదని భావిస్తున్నాం.

మన జనాభాలో అధిక సంఖ్యాకులకు ప్రాథమిక వైద్య సౌకర్యాలు సమకూర్చడానికి ప్రభుత్వం ఇకముందు కూడా ప్రాధాన్యమిస్తూనే వుంటుంది. ఈ లక్ష్యసాధనకు అనుగుణంగా-ప్రజలందరికీ మెరుగైన వైద్య సౌకర్యాలూ, కుటుంబ నియంత్రణ సేవలూ అందించేందుకుగాను-పూర్వపు తాలూకా స్థాయి ఆస్పత్రులూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలూ, ఉపకేంద్రాలను తగినంతగా పెంపొందించడం జరుగుతోంది. గిరిజన ప్రాంతాలు; సముద్ర జాలరులు నివసించే ప్రాంతాలు; హరిజనవాడలు; ఎడంగావున్న వెనుకబడిన తరగతుల వాడల్లో ప్రాథమిక వైద్య సౌకర్యాలకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది. 1987-88 వార్షిక ప్రణాళికలో వైద్యరంగం పెట్టుబడిని లోగడ కంటె 13.7 శాతం ఎక్కువగా 33 కోట్ల 45 లక్షల రూపాయలకు పెంచుతున్నాం. ఈ రంగంలో చేపట్టనున్న కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు: (ఎ) రాష్ట్రంలో కుష్ఠు; గొంతువాపు వ్యాధి, గినీ పురుగు వంటి వ్యాధులను నిర్ణీత కాలంలో నిర్మూలించడానికి చర్యలు తీసుకోవటం ; (బి) వ్యవసాయ కార్మికులు; రిక్షాతొక్కేవారు; రాళ్ళు కొట్టేవారూ మొదలైన శ్రామికులకు వృత్తిపరంగా వచ్చే కొన్ని ప్రత్యేక వ్యాధులపరిశీలన; నియంత్రణ; నివారణ, చికిత్సల కోసం కొత్తచర్యలు తీసుకోవటం.

ప్రస్తుత బడ్జెట్‌లో చేసిన కొన్ని మార్పుల గురించి ఇప్పుడు ప్రస్తావిస్తాను. బడ్జెటు ; ఎకౌంటింగ్ వర్గీకరణలో కేంద్ర ప్రభుత్వం కొన్ని సవరణలు చేసింది. ఆ మార్పులకనుగుణంగానే మీకిప్పుడు సమర్పిస్తున్న ఈ బడ్జెటు రూపొందించడం జరిగింది.

ఎకౌంటింగ్ వర్గీకరణ-ప్రణాళికా వర్గీకరణల మధ్య మరింత సన్నిహిత సంబంధాలను సాధించే లక్ష్యంతో ఈ మార్పులు జరిగాయి. అంచనాల సంఘం ఆమోదంతో పద్దుల ప్రతిపాదనలో కూడా కొన్ని మార్పులు చేశాం. గిరిజన ఉప ప్రణాళికకు ప్రత్యేక పద్దు సమర్పించడం ఈ మార్పులో ప్రధానమైంది.

ఈ బడ్జెటు ప్రతిపాదనల్లో పొందు పరచిన లెక్కల గురించీ, అంచనాల గురించీ స్థూలంగా వివరిస్తాను.

## 1985-86 లెక్కలు

1985-86 సంవత్సరంలో 79 కోట్ల 26 లక్షల రూపాయల రెవెన్యూలోటు వుండగలదని అంచనా వెయ్యగా, వాస్తవానికి 7 కోట్ల 31 లక్షల రూపాయల లోటు తేలింది. 123 కోట్ల 97 లక్షల రూపాయలు ట్రెజరీ బిల్స్‌లో పెట్టుబడి పెట్టిన తర్వాత – ఈ ఏడాది 19 కోట్ల 56 లక్షల మైనస్ బాలెన్స్‌తో ముగిసింది. అంటే ఈ సంవత్సరంలో 104 కోట్ల 41 లక్షల రూపాయల మిగులు వుందన్న మాట.

## 1986-87 సవరించిన అంచనాలు

1986–87 సంవత్సరంలో 15 కోట్ల 74 లక్షల రూపాయల లోటు వుండ గలదని మొదట్లో అంచనా వెయ్యగా, సవరించిన అంచనాల ప్రకారం–181 కోట్ల 5 లక్షల రూపాయల రెవెన్యూ లోటు తేలింది. ప్రణాళికా ఖర్చు పెరగటమూ, వరదలు, అనావృష్టివల్ల అనుకోని ఖర్చులు రావటమూ ఇందుకు ప్రధాన కారణం. మొదటి అంచనాల ప్రకారం ఈ సంవత్సరంలో 166 కోట్ల 52 లక్షల రూపాయల లోటు వుండగలదని అనుకోగా, 66 కోట్ల 65 లక్షల రూపాయల మైనస్ బాలెన్స్‌తో ఈ ఏడాది ముగియ గలదని ఇప్పుడు భావిస్తున్నాం.

## 1987-88 బడ్జెట్ అంచనాలు

1987–88 సంవత్సరానికి 187 కోట్ల 2 లక్షల రూపాయల రెవెన్యూ మిగులు వుండగలదని అంచనా. పన్ను రాబడి పెరగటం వల్లా, వరద సహాయ కార్యక్రమాల కేటాయింపులు తగ్గటం వల్లా – ఈ మిగులు వుండగలదని భావిస్తున్నాం. 1987–88 సంవత్సరం 232 కోట్ల 83 లక్షల రూపాయల మైనస్ బాలెన్స్‌తో ముగియగలదని అంచనా.

ప్రస్తుతం వున్న వనర్ల నుండి వసూళ్ళు సాధ్యమైనంత ఎక్కువ చెయ్యటం ద్వారానూ, ప్రణాళికేతర, అనుత్పాదక, అభివృద్ధికి దోహదం చెయ్యని ఖర్చు సాధ్యమైనంత తగ్గించటం ద్వారానూ ఈ లోటు భర్తీ చెయ్యాలని సంకల్పించాం. ఈ ఏడాదిలో–కొత్త మార్గాల ద్వారా అదనపు వనర్లు పెంపొందించవలసిన అవసరం కూడా రావచ్చు. ఇలా చెయ్యవలసి వచ్చిన పక్షంలో – పన్నులు ప్రధానంగా రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కృషివల్ల ఎక్కువ ఫలితాలు పొందిన వారిపైనా, అంటే, ఒక రకంగా వున్న వారిపైన పడేవిధంగా సాధ్యమైనంత శ్రద్ధ తీసుకుటాం. పెట్టుబడి మార్కెట్‌లో ప్రయోజనం పొందడానికి వీలుగా – కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇచ్చిన మాదిరిగా–రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు కూడా బాండ్ల ద్వారా డిపాజిట్లు సేకరించడానికి అనుమతి ఇవ్వాల్సిందని కేంద్ర ప్రభుత్వాన్ని

కోరాం. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కన్‌సైన్‌మెంట్ పన్ను ఇంకా రాలేదు. రాష్ట్ర రెవెన్యూ రాబడిని పెంచగల కన్‌సైన్‌మెంట్ పన్ను విధింపు గురించి కేంద్రం తక్షణమే తగు శ్రద్ధ తీసుకోగలదని ఆశిస్తున్నాం.

తక్కువగా వున్న వనర్లు వృధా కాకుండా వుండాలంటే - నానాటికి పెరుగుతున్న ప్రభుత్వ ఖర్చు సక్రమంగా వినియోగమయ్యేటట్లు చాలా శ్రద్ధగా గమనిస్తూ వుండాలి. పునరారంభ విత్త విధానాన్ని కొనసాగించటంతో పాటు- ఎకౌంటింగ్, ఆడిటింగ్, ఆర్థిక విధానాలను మెరుగు పర్చడానికి పటిష్టం చెయ్యడానికి గల వివిధ మార్గాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ఈ ఏడాది బడ్జెట్ ; ఇందులో ప్రతిపాదించిన ప్రణాళికా కేటాయింపులూ కూడా—రాష్ట్ర సాంఘిక ఆర్థికాభివృద్ధి సత్వర సాధనకు జరుగుతున్న కృషిని ప్రతిఫలిస్తాయని గౌరవనీయులైన సభ్యులు అంగీకరించగలరన్న విశ్వాసం నాకుంది. ఆర్థికాభివృద్ధి లక్ష్యాలకూ సాంఘిక సమానతకూ మధ్య వైరుధ్యం లేదని మా అభిప్రాయం. అంతేకాదు-పరస్పర సహకారం వల్లనే ఈ రెండు ఆశయాలూ నిలబడ గలుగుతాయి. ఆరోగ్యవంతమైన, ప్రజాస్వామిక, సామ్యవాద ప్రగతి సాధకమైన వ్యవస్థ ఏర్పాటుకుగాను – ఈ రెండు లక్ష్యాలనూ సమ్మిళితం చెయ్యడానికి సమైక్యం చెయ్యడానికి ఈ బడ్జెట్ ప్రయత్నించిందని గౌరవనీయులైన సభ్యులు గుర్తించ గలరనడంలో సందేహం లేదు. పెరుగుదలకోసం జరిగే ఈ కృషిలో ప్రతి ఒక్కరూ పూర్తిగా పాల్గొనేట్టు చూడటమే కాకుండా, అదే సమయంలో బలహీన వర్గాల వారికి సాంఘిక, ఆర్థిక న్యాయం లభింప చెయ్యవలసిన అవసరంకూడా వుంది. ఈ విధంగా నిర్దేశించుకున్న మార్గాన ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించటమన్నది ఉత్తేజకరమైన సాహసిక చర్య. ఈ సహసం చెయ్యటంలో భావికాలపు సమాజం గురించీ, పరివర్తన ఏ మార్గాన రావాలన్న విషయం గురించీ మాకు స్పష్టమైన అవగాహన వుంది. ఈ ప్రజాస్వామిక సామ్యవాద దృష్టితోనూ, శీఘ్రంగానూ ఆరోగ్యకరమైన రీతిలోనూ రాష్ట్ర సాంఘిక, ఆర్థికాభివృద్ధి సాధనకు సాగే మన పురోగమనంలోనూ వచ్చే ఏడాది ఒక మైలురాయి కాగలదని నేనాశిస్తున్నాను. ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగటానికి వీలుగా-ఆరు మాసాల ఖర్చుకుగాను-ఈ 'వోట్ ఆన్ ఎకౌంట్' బడ్జెటును ఆమోదించవలసిందిగా విధాన సభకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంతటితో నా యీ ప్రసంగాన్ని ముగించి, సభవారి ఆమోదం కోసం బడ్జెట్ సమర్పిస్తున్నాను.

జై హింద్

మిస్టర్ స్పీకర్:—1987-88 బడ్జెటుకు సంబంధించి కోత తీర్మానాలను 24-8-87 తేదీ ఉదయం గం. 10-00 ల వరకు స్వీకరించడం జరుగుతుంది.

ఈ సభ సమావేశాన్ని 24–3–87 ఉదయం గం. 8–30 లకు వాయిదా వేస్తున్నాను.

12–20 p.m. అసెంబ్లీ సమావేశము 24–3–1987, మంగళవారము ఉదయం గం. 8–30 లకు వాయిదా పడినది.